సూర్య
www.suryaa.com

# విలేకరులు కావలెను

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ..

పాల్వంచ రూరల్, పినపాక, మణుగూరు రూరల్, కొత్తగూడెం టౌన్,

నోట్ : అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

జిల్లా బ్యూరో ఇంచార్జ్ మహమ్మద్ షఫీ, సెల్ : 9704743255



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...






బుధవారం 30, ఏప్రిల్ 2025 8 పేజీలు




# పదవులు శాశ్వతం కాదు.. ప్రజలకు చేసిన పనులే శాశ్వతం

- పూసుకుంట, కట్కూరు గ్రామాల్లో పర్యటించిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే జారే
- గిరిజనుల ఏళ్లనాటి రహదారి సమస్యను పరిష్కరించిన తుమ్మల
- మూడు హై లెవెల్ బ్రిడ్జిలను ప్రారంభోత్సవం
- రూ 10 కోట్లతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన...

దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) - పదవులు శాశ్వతం కాదని.. ప్రజలకు చేసిన పనులే శాశ్వతం అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న గిరిజన కొండరెడ్ల గ్రామం అయినటువంటి పూసుకుంట, కట్కూరు, గ్రామాలలో మంత్రి తుమ్మల తో పాటు, స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా గిరిజన గ్రామాలను అభివృద్ధి చేసే దిశలో కొండ రెడ్ల జీవితాలలో ఎన్నో ఏళ్లుగా సమస్యగా ఉన్న రహదారి పనులను ప్రారంభించిన అతి కొద్ది కాలంలోనే రూ 4 కోట్ల 18 లక్షల వ్యయంతో మూడు హై లెవెల్ బ్రిడ్జిలను నిర్మాణం

2లో



# కడుపు ఎందుకు మండుతోంది కేసీఆర్...!

- ఇందిరమ్మ రాజ్యంలో పేదోడు సన్న బియ్యం తింటున్నందుకా లేక ఇందిరమ్మ ఇళ్లు పేదోళ్లకు ఇస్తున్నందుకా...?
- పింక్ కలర్ షర్ట్ వేసుకుంటే చాలు....మీరు వారికి ధరణి చట్టాన్ని చట్టం చేశారు
- అనాలోచితంగా .... ఆర్భాటంగా ధరణిని తీసుకోచ్చారు
- మేము తీసుకొచ్చిన భూ భారతి చట్టం పార్టీలతో సంబంధం లేకుండా అందరికీ న్యాయం చేస్తుంది
- ధరణితో వచ్చిన నష్టాన్ని... కష్టాన్ని పూడ్చేందుకే కొత్త చట్టం తెచ్చాం
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- నేలకొండపల్లి మండలం సుర్దేపల్లిలో భూ భారతి చట్టం పై నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరు

ఖమ్మం బ్యూరో నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ : మొన్న వరంగల్ లో జరిగిన సభలో ఈ రాష్ట్రాన్ని చూస్తుంటే కడుపు మండుతోంది అని మాట్లాడారు కేసీఆర్ ... ఇందిరమ్మ రాజ్యంలో పేదోడు సన్న బియ్యం తింటున్నందుకా...! ఇందిరమ్మ ఇళ్లు పేదోళ్లకు ఇస్తున్నందుకా...? లేక రైతు సోదరులకు రుణమాఫీ సక్రమంగా చేసినందుకా...? ఎందుకు అని అడుగుతున్నాను అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. భూ భారతి - 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో భాగంగా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం సుర్దేపల్లిలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ప్రభుత్వం అనాలోచితంగా ... ఆర్భాటంగా ధరణి చట్టాన్ని రూపొందించిందన్నారు.

2వ పేజీలో...

# పాత మిట్టపల్లిలో విషాదం





- గ్యాస్ సిలిండర్ లీక్
- ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృతి
- నలుగురికి తీవ్ర గాయాలు
- శోకసముద్రంలో గ్రామస్తులు

తల్లాడ సూర్య మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని పాత మిట్టపల్లి గ్రామంలో గ్యాస్ సిలిండర్ లీక్ అయ్యి ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృతి చెందగా మరో నలుగురు తీవ్ర గాయాలతో కొట్టుమిట్టాడుతున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పాత మిట్టపల్లి గ్రామానికి చెందిన గుత్తికొండ వినోద్ అనే వ్యక్తి తన నివాస గృహం లో సోమవారం రాత్రి వంటగ్యాస్ అయిపోవడంతో కొత్త సిలిండర్కు రెగ్యులేటర్ను అమర్చగా,అది సక్రమంగా అమరకపోవడంతో గ్యాస్ లీకేజీ అయిందని తెలిపారు.




# భూ భారతి చట్టం రైతులకు వరం : ఎమ్మెల్యే తెల్లం

భూ భారతి చట్టంపై రైతుకులకు అవగాహన సదస్సు...

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- భద్రాచలంపట్టణ పరిధిలోని చర్ల రోడ్డులో ఉన్న మార్కెట్ యార్డ్ లో 2025 భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు.మంగళవారం భూభారతి చట్టం పై నిర్వహించిన అవగాహన సదస్సుకు భద్రాచల ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి, రాహుల్, శిక్షణ కలెక్టర్ శర్మతో కలిసి నూతన భూభారతి చట్టం అమలుపై రైతులకు క్లుప్తంగా అవగాహన కల్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భూముల విషయంలో రైతులకు ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి

2వ పేజీలో...


ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు



ఉపాధ్యాయుడిగా 36 సంవత్సరాలు ,
ఒక సంవత్సరం పాటు ఇల్లందు ఎం ఈ ఓ, గ పనిచేసి
30. 4.25న ఇల్లందు మండల విద్యాశాఖ కార్యాలయంలో
ఉద్యోగ విరమణ చేస్తున్న
గా. శ్రీ టి. వి .ఆర్. ఎన్ స్వామి గారికి
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలతో..

కుటుంబ సభ్యులు
భార్య :
శ్రీమతి రేణుకాదేవి
కుమారుడు -కోడలు :
తిరునగరి సతీష్ చంద్ర స్వామి - శివన్య.
కూతురు - అల్లుడు
ముత్తవరపు శ్రీవల్లి -రవికాంత్
మనుమలు - మనవరాలు
విష్ణు తేజస్, శ్రేయాన్స్ చంద్ర స్వామి, హన్విత

# పదవులు శాశ్వతం కాదు .. ప్రజలకు చేసిన పనులే శాశ్వతం







మొదటి పేజీ తరువాయి





చేయించి గిరిజనులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉగాది నాటికి మూడు బ్రిడ్జిలను పూర్తి చేస్తానని చెప్పిన మాట ప్రకారం మూడు హై లెవెల్ బ్రిడ్జిలను ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ క్రమంలోనే రహదారి పనుల కోసం రూ 10 కోట్లతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసారు. అనంతరం ఐటీడీఏ పీవో రాహుల్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ పూసుకుంట, కటుకూరు గ్రామాల గిరిజన ప్రజల కళ్ళల్లో ఆనందోత్సవాలు నింపడం కోసం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పడిన తపన చేసిన కృషి గ్రామాల ప్రజలు ఎప్పటికీ మర్చిపోరన్నారు. తాను ఎన్నికల సమయంలో పూసుకుంట, కటుకూరు గ్రామాలకు వచ్చినప్పుడు ఎన్నో సమస్యలు తన ముందుకు తీసుకువచ్చారని దానిలో భాగంగానే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు సమస్యలు పరిష్కారాన్ని కృషి చేయడంలో తను భాగస్వామ్యం వహించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. గ్రామంలోని ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు, భూమి ఉండి సాగు చేసుకోలేని వారికోసం బోర్లను ఏర్పాటు చేసి మోటార్లను అమర్చే కార్యక్రమం కూడా తామే తీసుకున్నామన్నారు. గిరిజనలు అన్ని విధాల అభివృద్ధి చెందడం కోసం తాను సాయిశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ తన రాజకీయ జీవితంలో గత 40 సంవత్సరాలుగా ఈ గ్రామాలను చూసుకుంటూ వస్తున్నానని కొండలలో జీవిస్తున్న కొండరెడ్ల జీవితాలలో వెలుగులు నింపడానికి అన్ని విధాల కృషి చేశానని అన్నారు. ఏళ్ల తరపడిగా ఉన్న సమస్యను తాను పనిచేస్తున్న ప్రభుత్వాలతో, అధికారుల సమన్వయంచేసుకొని ఎలాగైనా గ్రామానికి రహదారిని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో పది సంవత్సరాల క్రితమే రహదారి కోసం రూ 30 కోట్లను మంజూరు చేయించానని కొన్ని అనివార్య కారణాల వలన రహదారి పనులలో జాప్యం కలిగిందన్నారు. ఈసారి ఎలాగైనా పూసుకుంట, కట్కూరు గ్రామాలకు రహదారి ఏర్పాటును చేసి వ్యవసాయ రంగాన్ని కూడా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నామని అన్నారు. గిరిజన గ్రామాలకు అన్ని రకాల మౌలిక వసతులు సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని, గిరిజనుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధికి కావలసిన నిధులను మంజూరు చేస్తున్నారని తెలిపారు. ఈ దిశలోనే గిరిజన కుటుంబాలు వారి పిల్లల కు బంగారు భవిష్యత్తు ఇవ్వటం కోసం అన్ని శాఖల అధికారులు సహకరించాలని కోరారు. పూసుకుంట, కటుకూరు గ్రామాలను జిల్లా అధికారులు నెలకు ఒకసారి పర్యటించాలని, వ్యవసాయ రంగంలో కూడా అవగాహన కలిగించడంలో అధికారులు ముందస్తుగా ఉండాలన్నారు. పామాయిల్ పంట వేసుకునే వారికి అంతర పంట వేసుకునే విధంగా అన్ని విధాల సహకరించాలని వారికి ఆదాయ వనరులు పెరిగేలా అవగాహన కలిగించాలన్నారు. ఈ క్రమంలోనే ఐటీడీఏ ద్వారా మంజూరైన డిజే బాక్స్, టెంట్ హౌస్ సామియానా లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్, ఎస్పీ రోహిత్ రాజ్, ఆర్డీవో మధు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రావు గంగాధర్ రావు, ఎర్ర గొర్ల రాధాకృష్ణ, చిన్న శెట్టి యుగంధర్, దిశా కమిటీ సభ్యురాలు ఏసుమణి, ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, గిరిజన సంఘ అధ్యక్షులు మడకం రాజేష్, కాసాని నాగప్రసాద్, దొడ్డా ప్రసాద్,దొడ్డా భాస్కరరావు, జిల్లా , మండల అధికారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడుపు ఎందుకు మండుతోంది కేసీఆర్...!





మొదటి పేజీ తరువాయి

పింక్ కలర్ షర్ట్ వేసుకున్న వారందరికీ చట్టాన్ని చుట్టం చేశారని ఆరోపించారు. వారి హయంలో మూడున్నరేళ్ల పాటు ధరణి ఉన్నా కనీసం విధివిధానాలు రూపొందించలేదని విమర్శించారు. ధరణి చట్టం వల్ల ఎంతో మందికి నష్టం జరిగింది తప్ప లాభం జరగలేదని తెలిపారు. ఆ నష్టాన్ని , కష్టాన్ని పూడ్చేందుకే భూ భారతి చట్టాన్ని ఇందిరమ్మ రాజ్యంలో.... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తీసుకు రావడం జరిగిందన్నారు. 18 రాష్ట్రాల్లో ఉన్న రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించాక... ఆ చట్టాల్లో ఉన్న మంచి చెడులను అన్నింటినీ మేధావులు, రిటైర్డ్ అధికారులు, సీనియర్ కలెక్టర్ల తో చర్చించి పేదోళ్లకు న్యాయం జరిగే విధంగా భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. సమస్య ఏదైనా దానికి భూ భారతి తో శాశ్వత పరిష్కారం జరిగేలా ఈ చట్టం పనిచేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికి మాత్రమే చట్టం పనిచేయదని పార్టీలకు అతీతంగా ఏ పార్టీకి చెందిన వారైనా వారి సమస్యల్లో న్యాయం ఉంటే కచ్చితంగా వారికి ఈ చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. మేము తీసుకొచ్చిన చట్టంలో విధి విధానాలను వందరోజుల్లోనే రూపొందించి వాటిని ప్రజలకు అంకితం చేసే కార్యక్రమం ఈ నెల 14వ తేదీన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి రోజున నిర్వహించడం జరిగిందన్నారు. ఈ చట్టం ప్రజలందరికీ చుట్టంలా పనిచేస్తుందని హామీ ఇచ్చారు.

# భూ భారతి చట్టం రైతులకు వరం : ఎమ్మెల్యే తెల్లం



భూభారతి ద్వారా అవకాశమని, ప్రభుత్వం కల్పించిందని భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించే వారాన్ని నేడు కోర్టుల ఆశ్రయించకుండానే షెడ్యూల్‌ను ఏర్పాటు చేసి భూమి విలువ రూ 5 లక్షల లోపు ఉన్న పక్షంలో ఆర్డిఓ స్థాయి 5 లక్షల పైగా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి రైతు భూ సమస్యను పరిష్కరించడానికి అవకాశం ప్రభుత్వం కల్పించిందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ స్థాయిలో సమస్య పరిష్కారం కాని పక్షంలో సీసీఎల్ఏకు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. భూభారతలో రెవెన్యూ రికార్డుల్లో సరిగ్గా మెయింటినెన్స్ చేస్తారని ప్రతి సంవత్సరం భూముల రికార్డులను తీసి ఆ ఫైల్లను తాసిల్ కార్యంలో భద్రపరుస్తామన్నారు. ఇప్పుడు అమలు చేస్తున్న భూభారతిలో సైతం ఎలాంటి లోపాలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని ఆయన చెప్పారు. మారుమూల ప్రాంతం గిరిజన రైతులు ఈ భూభారతి చట్టాన్ని సద్విని చేసుకొని ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న భూ సమస్యల సంబంధిత తాసిల్దారు, ఆర్డిఓ అధికారులను కలిసి పరిష్కరించుకోవాలని భూ సమస్యల విషయంలో అధికారులు ఎవరైనా సహకరించకపోతే వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి కానీ తన దృష్టికి తీసుకు వస్తే రైతుకు న్యాయం చేయడమే లక్ష్యంగా పని చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. దశాబ్ద కాల్లం నాటి భూ సమస్యలు పరిష్కరించే విధంగా రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకువచ్చిన భూభారతి చట్టం రైతు భూములకు భరోసా కల్పిస్తుందని తెలిపారు.. ఈ భూభారతి చట్టం అన్యాయంగా ఈక్రయించే మోసాలను అడ్డుకునే శక్తివంతమైనచట్టంగా పేర్కొన్నారు. 2014 ముందుగా ఉన్న సాదా బైనమాలను పరిశీలించి కనీస 12 సంవత్సరాల అనుభవంతో భూమిని సాగు చేస్తున్న రైతులకు 13 (బి )దృవీకరణ పత్రాలు జారీ చేస్తాం. ఇది రైతుల హక్కులను చట్టబద్ధంగా గుర్తించే ప్రక్రియ అని పేర్కొన్నారు. రైతు స్వయంగా రాసుకునే దస్తావేజును పరిణామలోకి తీసుకుంటామని స్పష్టం చేశారు ధరణిలో లేని అప్పిలు హక్కు భూభారతిలో అందుబాటులకు వచ్చింది రైతులు తమ భూములపై ఏమైనా అభ్యంతరాలకు ఉంటే అధికారుల కు తెలియ పరచుకోవచ్చు అని తెలిపారు. భూములు పై విచారణ గ్రామస్థాయిలను గ్రామ పాలనాధికారి ద్వారా జరిగేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో రెవిన్యూ కార్యాలయాలు చుట్టూ తిరుగుదల లేకుండా రైతులు తక్కువ సమయంలోనే న్యాయం జరుగుతుందని వివరించారు. భూభారతి పోర్టల్ పూర్తిగా ప్రభుత్వ నిర్వహిస్తుందని మునుపటిలా ప్రైవేటు సంస్థలకు బాధ్యత అప్పగించడం లేదని తెలిపారు రైతు సంక్షేమము అభివృద్ధి లక్ష్యముగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో కే,దామోదర్ రావు,తాసిల్దార్ శ్రీనివాసరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పాత మిట్టపల్లిలో విషాదం

మొదటి పేజీ తరువాయి

గ్యాస్ లీకేజ్ అయిన విషయాన్ని గమనించకపోవడం, గ్యాస్ పరిసర ప్రాంతంలో వ్యాపించడంతో ఆ ప్రాంతంలో వాటర్ హీటర్ నడుస్తుండటం, కట్టెల పోయి రగులుతుండటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి దట్టమైన పొగతో ఇంటిని అలుముకున్నాయని తెలిపారు. అదే సమయంలో ఇంటిలో వినోద్ పాటుఅతని పిల్లలు తరుణ్,వరుణ్,వినోద్ చెల్లెలు పిల్లలు ప్రిన్సీ,లింసీ మరియు వినోద్ నాయనమ్మ సుశీల ఇంట్లోనే ఉండటంతో మంటల్లో చిక్కుకొని గాయాలు పాలయ్యారని తెలిపారు. వెంటనే గమనించిన స్థానికులు, హమాలీలు గోనెబస్తాలతో మంటలను అదుపుచేసి గాయపడ్డ వారిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా తరుణ్ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి చేర్చగా చికిత్స పొందుతూ తరుణ్ (8) మృతి చెందాడని,ఖమ్మం లోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ వినోద్ నాయనమ్మ సుశీల (70) కూడా మరణించింది అన్నారు. కాలిన గాయాలతో కొట్టుమిట్టాడుతున్న మిగిలిన వారిని సైతం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించాల్సిందిగా వైద్యులు సూచించినట్లు సమాచారం.

### కన్నీరు తెప్పించిన చిన్నారుల ఆర్తనాదాలు

వేసవి సెలవులలో ఇంటికి వచ్చిన మేనత్త పిల్లలతో కలిసి పగలంతా ఆడి,పాడి సాయంత్రం వేళ స్నానం చేసి ఇంట్లోకి అడుగు పెట్టిన వెంటనే ఏమైందో అర్థం కాని స్థితిలో,ఇంట్లో అల్లుకున్న పొగలో, చెలరేగుతున్న మంటలలో చిక్కుకొని,స్థానికుల సహకారంతో బిక్కు బిక్కు మంటూ భయపడుతూ కాలిన గాయాలతో చిన్నారులు చేసిన ఆర్తనాదాలు చూసి సంఘటన స్థలానికి చేరుకున్న స్థానికులు సాయం చేయాలని ఉన్న ఏమి చేయలేని స్థితిలో అభం శుభం తెలియని ఈ చిన్నారులకు ఎందుకీ ఈ కష్టం కలిగించావు దేవుడా అని కన్నీరు మున్నీరుగా విలపించారు.

### చేయి చేయి కలుపుదాం.. మిగిలిన ప్రాణాలను కాపాడుకుందాం

గ్యాస్ సిలిండర్ లీక్ అయ్యి చెలరేగిన మంటల్లో చిక్కుకొని ఇద్దరు మృతి చెందగా మిగిలిన నలుగురు కొన ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుండగా వారికైనా మెరుగైన వైద్యం అందించి కనీసం వారి ప్రాణాలైనా కాపాడుకుందామని గ్రామస్తులు చేయి చేయి కలిపి దాతల సహాయ సహకారాల కోసం ప్రయత్నం చేస్తున్నారు.

# కవి ప్రసాద్‌ను అభినందించిన జిల్లా ఎస్.పి



**భద్రాచలం,సూర్య(మేజర్‌న్యూస్)-** 7వ నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించిన భద్రాచలం పోలీస్‌స్టేషన్లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రసాద్‌ను మంగళవారం జిల్లా ఎస్‌పి. రోహిత్ రాజ్, భద్రాచలం ఏఎస్‌పి అభినందించారు. జిల్లా ఎస్. పి మాట్లాడుతూ ఇటువంటివి ఇంకా సాధించి పోలీస్ డిపార్ట్మెంట్ కు పేరు తీసుకురావాలని తెలియజేసారు. ప్రసాద్ తన విజయానికి సహకారం అందించిన కుటుంబ సభ్యులకు , పోలీస్ ఉన్నత అధికారులకు, కోచ్‌లు గిరి ప్రసాద్, జిమ్ రాంరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసారు.

# ఏపీ రాష్ట్ర ట్రైకార్ ఛైర్మన్‌ను కలిసిన ఇల్లందు టీడీపీ నేతలు



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ ఛైర్మన్ బొర్రగ్ శ్రీనివాసరావు ను ఇల్లందు తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అత్యంత విజయవంతంగా పాలనా అందిస్తుందని రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీ తెలంగాణలో కూడా అత్యంత బలమైన శక్తిగా మారుతుందని ఆ దిశగా చంద్రబాబునాయుడు అడుగులు వేస్తున్నారని ధైర్యంగా ఉండి పార్టీని ప్రజల వద్దకు తీసుకెళ్లాలని వారు సూచించారు.అనంతరం ముద్రగడ వంశీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఇల్లందులో బలంగా ఉందని నిరంతరం ప్రజల్లో ఉండి పనిచేస్తున్నామని చంద్రబాబు స్ఫూర్తి తో ముందుకు వెళుతున్నామని వారు తెలిపారు. సభ్యత్వంలో కూడా అత్యధికంగా చేసి రాష్ట్ర పార్టీ చేతుల మీదుగా అవార్డ్ తీసుకున్నామని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు,తెలుగుదేశం పార్టీ ఇల్లందు పట్టణ అధ్యక్షులు పాలమాలు బాలకృష్ణ,టీడీపీ సీనియర్ నాయకులు శ్యామ్ తివారి, కారు నర్సన్న, చెలిమల బాబు,మైపా బాలరాజు,అయ్యోరి నాగరాజు,దేశవత్ శ్రీహరి, గుగులోత్ రాందాస్, మాటేలా రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ ఉత్పత్తులను దగ్గరలోని డిఆర్డిపోలో అమ్ముకోవాలి

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- అటవీ ఉత్పత్తులను జిసిసి దగ్గర్లోని డిఆర్ డిపోలో కూడా అమ్ముకునే సౌకర్యం కల్పించినట్లు జిసిసి మేనేజర్ నరసింహ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని జిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అటవీ ఉత్పత్తులను



మధ్య దళారులకు అమ్మి మోసపోకూడదని సూచించారు. గిరిజన సహకార సంస్థ ద్వారా కిలో ముష్టి గింజలు రూ.75, కుంకుళ్ళు రూ.40, ఇప్ప పూలు రూ.30, ఇప్ప పలుకు రూ.29, కరక్కాయ రూ.15, కానుగ కాయ రూ.10, కొనుగోలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున గ్రామాలలోని ఉత్పత్తుల సేకరణ దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో అకౌంటెంట్ బూసేయ్య, జిసిసి సేల్స్ మెన్లు పూనం లక్ష్మయ్య, గలిగ చెన్నయ్య, అంబటి శ్రీనివాస్, మొల్కం పగదయ్య, గుండాల అల్లపల్లి రెండు మండలాల సేల్స్ మెన్లు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో కబ్జా దారుల పై కొరడా

**సూర్యదినపత్రిక ఎఫెక్ట్**



సూర్య

కబ్జాదారుల గుప్పిట్లో కొత్తగూడెం పురపాలక సంఘం ?



కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) - కొత్తగూడెం మున్సిపాలిటీలో కబ్జా దారుల పై కొత్తగూడెం పురపాలక సంఘం టౌన్ ప్లానింగ్ అధికారులు కొరడా ఝులుపించారు. ఈనెల 28న సోమవారం సూర్య దినపత్రికలో" కబ్జాదారుల గుప్పిట్లో కొత్తగూడెం పురపాలక సంఘము"శీర్షిక తో వచ్చిన వార్తకుస్పందనగా కొత్తగూడెం పురపాలక సంఘం టౌన్ ప్లానింగ్ అధికారులు కొరడా ఝులుపించారు. మంగళవారం మధ్యాహ్నం 22వ వార్డు సఫాయి బస్తీలో ఇంటి నెం 6-12-116 రోడ్డు ఆక్రమించి వేసిన స్లాబ్ ను మున్సిపల్ అధికారులు జెసిబితో తొలగించారు.సదరు ఇంటి యజమానికి చరవాని ద్వారా సంప్రదించగా స్పందించడం లేదని వారికి నోటీసులు ఇచ్చి మిగిలిన ఆక్రమణలు తొలగిస్తామని అధికారులు తెలిపారు. ఈ విషయంలో మున్సిపల్ అధికారుల చొరవ చేసి బస్తీ ప్రజల హర్షం వ్యక్తం చేశారు.కొత్తగూడెం పురపాలక సంఘం చర్యతో కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఇక పై కొత్తగూడెంలో ప్రభుత్వ భూములను ఎవరు కబ్జా చేసిన స్వాధీనం చేసుకుంటామని మున్సిపల్ అధికారులు తెలిపారు.

# ఇందిరమ్మ ఇంటి కోసం వికలాంగురాలి పోరాటం



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)- అసలే వికలాంగురాలు పైగా ఒంటరి మహిళ నివసించడానికి కొంత స్థలంలో సిమెంటు రేకులను ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నది. వర్షం వస్తే ఇంట్లోకి నీళ్లు రావడం, గాలి దుమారాలకు ఇల్లు ఎప్పుడు పడిపోతుందోనన్న భయంతో ఖాళీ చేసి కొంత దూరంలో ఇల్లు అద్దెకు తీసుకొని జీవనాధారంగా పెట్టుకొన్న కుట్టు పని తో జీవనం సాగిస్తుంది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం లో ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకోగా ఆర్ అండ్ ఆర్ కాలనీ కమిటీ సభ్యులు నిర్లక్ష్యంగా తన పేరును తొలగించారని విలేకరుల ఎదుట ఆవేదన వ్యక్తం చేసింది. తన పేరు ధారావత్ కైలాస్ బాయి అని పుట్టుకతోనే వికలాంగురాలునని, తల్లిదండ్రులు కూడా అంతంతమాత్రంగానే ఉన్నారని,డిగ్రీ వరకు చదువు చెప్పించారు కానీ తనను వివాహం చేసుకోవడానికి ఎవరు ముందుకు రాలేదని తెలిపారు. దీంతో ఆత్మస్థైర్యంతో నిలబడి అంగవైకల్యాన్ని లెక్కచేయకుండా కుట్టు పనిని నేర్చుకొని ఒంటరి మహిళగా జీవిస్తున్నారని తెలిపింది. అందరితోపాటు ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నానని తనపై కక్ష కట్టిన ఆర్ అండ్ ఆర్ కాలనీ 13వ వార్డు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు ఎస్.రాంబాబు, బి. వెంకన్న, బి.సోను, మదుగు వెంకటలక్ష్మి, సునీతా బాయ్ కలిసి సెలక్షన్ లిస్ట్ లో తొలగించారని ఆవేదన వ్యక్తం చేసింది. వార్డ్ ఆఫీసర్ లాకావత్ తేజ మున్సిపల్ కమిషనర్ లను కలిసి చెప్పినప్పటికీ ఎవరూ పట్టించుకోవడంలేదని తెలిపింది. సింగరేణి సంస్థలు ఉద్యోగాలు చేస్తున్న వాళ్లకు, ఇండ్లు ఉన్నవాళ్లకే కమిటీ సభ్యులు వత్తాసు పలుకుతూ తనలాంటి పేద మహిళలకు అన్యాయం చేస్తున్నారని ఆమె అన్నారు. ఇందిరమ్మ ఇంటి విషయంలో తనకు జరిగిన అన్యాయం పై అధికారులకు, కలిసిన వారందరికీ చెప్పు కుంటూ పోవడంతో కమిటీ సభ్యులు కన్నెర్ర చేసి నీకు ఇల్లు ఇవ్వడం ఇవ్వమని, వేరే చోట మీకు ఆస్తిపాస్తులు ఉన్నాయని బెదిరిస్తున్నట్లు ఆమె చెప్పారు. అయితే గతంలో పట్టణంలోని బాటన్ పిట్ ఏరియాలో మా తల్లిదండ్రులు సంపాదించిన స్థలాన్ని సింగరేణి సంస్థ స్వాధీనం చేసుకొని ఆర్ అండ్ ఆర్ కాలనీలో స్థలాలను ఇచ్చారని, తన పేరు పై కూడా స్థలం రావడంతో రేకుల షెడ్డు ను వేసుకుని జీవిస్తున్నానని ఆమె చెప్పారు.వర్షం నీళ్లు ఇంట్లోకి రావడం, గాలి దుమారాలకు ఇల్లు ఊగిపోయి ఎక్కడ పడుతుందోనన్న భయంతో ఒక అద్దె ఇంట్లో జీవిస్తున్నట్లు ఆమె తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో తనకు ఒంటరి మహిళ పెన్షన్ కూడా మంజూరు అయిందని, కనీసం ఈ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తారని ఆశతో ఉన్నానని ఆమె అన్నారు. కాబట్టి ఎమ్మెల్యే తన జీవన పరిస్థితిని అర్థం చేసుకొని ఇందిరమ్మ ఇల్లును ఇవ్వాలని ఆమె కోరారు.

# భద్రాచలం సమస్యలను పరిష్కరించాలి

**సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి**

**సిపిఐ ఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం..**




భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భద్రాచలం పట్టణ వ్యాప్తంగా నివాస ప్రాంతాలలో సిపిఐ ఎం పార్టీ శ్రేణులు నిర్వహించిన స్థానిక సమస్యల సర్వే లో వచ్చిన సమస్యలను పరిష్కరించాలని పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కి మంగళవారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ వద్ద నిర్మిస్తున్న కరకట్ట పనులు నత్తనడకన సాగుతుండడంతో రానున్న వర్షాకాలం వరద వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో కరకట్ట పునర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. పట్టణ వ్యాప్తంగా అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని కోరారు. భద్రాచలం కేంద్రంగానే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించినప్పటికీ నేటికీ భద్రాచలంలో ఇందిరమ్మ లబ్ధిదారుల వివరాలు అధికారులు బయటికి చెప్పడం లేదని ఇందిరమ్మ లబ్ధిదారుల లిస్టుల పేర్లతో గందరగోళాలను సృష్టిస్తున్నారని కలెక్టర్ జోక్యం చేసుకొని అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా కృషి చేయాలని కోరారు. సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానానికి అతి సమీపంలో చెత్త వేయటంతో యాత్రికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే డంపింగ్ యార్డ్ ను అక్కడి నుండి తరలించాలని కోరారు. సిపిఐ ఎం బృందం ఇచ్చిన వినతి పత్రం పై స్పందించిన జిల్లా కలెక్టర్ వీలైనంత త్వరగా భద్రాచలం సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు బందారు శరత్ బాబు, సున్నం గంగా, కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు, పారేల్లి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# బూర్గంపాడు ప్రభుత్వ ఆసుపత్రి ఇక్కడే....

**ఎక్కడికి తరలిపోదు..అవాస్తవాలను నమ్మొద్దు**

**ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హామీ**



బూర్గంపాడు, సూర్య(మేజర్‌న్యూస్)- బూర్గంపాడులోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం ఇక్కడి నుంచి తరలిపోవడం లేదని,ఇక్కడే ఉంటుందని.. అవాస్తవాలను ఎవరు నమ్మవద్దని,పినపాక ఎమ్మెల్యే పాయం వెంక టేశ్వర్లు అన్నారు. బుధవారం బూర్గంపాడులో భూభారతి చట్ట అవగాహన కార్యక్రమంలో పా ల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా స్పందించిన ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ బూర్గంపాడు లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి ఎక్కడికి తరలిపోవడం లేదని, ఇక్క డే ఉంటుందని, అవాస్తవాలను ఎవరు న మ్మవద్దని ఆయన అన్నారు. అదేవిధంగా అక్క డే ఉన్న జిల్లా కలెక్టర్ జితేష్.వి. పాటీల్ కు ఈ విషయాన్ని ఎమ్మెల్యే పాయం వివరించారు. ఆసుపత్రికి నిధులు ఉన్నాయని, ఆ నిధులతో ఆసుపత్రిని అభివృద్ధి చేసుకుందామని, ఇంజ నీర్లు వచ్చినప్పుడు స్థానికులు తగు సూచనలు సలహాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అనేక పేద ప్రజల వైద్యానికి అందుబాటు లో ఉన్న ఈ ఆసుపత్రిని అన్ని రకాలుగా అభి వృద్ధి చేసేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. ఎవరో చెప్పి న మాటలు నమ్మొద్దు అని,తాను ఎమ్మెల్యేగా చెబుతున్నాను ఇక్కడే ఆసుపత్రి ఉంటుందని ఇక్కడే నూతన భవనాలను నిర్మించుకుందామ ని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు మందా నాగ రాజు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భజన సతీ ష్, కైపు శ్రీనివాసరెడ్డి, కేసుపాక మహేష్, చిప్పా రాజు, దాసర సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల అర్హుల్లో అయోమయం

**తెరపైకి రోజుకో లిస్ట్ ఆందోళనలో లబ్ధిదారులు**

**ఇందిరమ్మ కమిటీ సభ్యులకు లబ్ధిదారుల జాబితా తెలుస్తుండడంతో బేరసారాలకు అవకాశం**

**ఎమ్మెల్యే హెచ్చరిస్తున్నా తీరు మార్చుకొని అధికార పార్టీ నేతలు**




**జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో సారాలకు దిగుతుండడంతో లబ్ధిదారులు అయోమయానికి గురవుతున్నారు.మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ప్రభుత్వం మొదటగా గ్రామసభలు నిర్వహించింది.గ్రామ సభల్లో అర్హులైన లబ్ధిదారుల జాబితాలో గ్రామస్తుల సమక్షంలో ప్రకటించారు.అనంతరం ఇండ్లు మంజూరు కానీ ప్రజలు గ్రామ సభల్లో నిరసన వ్యక్తం చేసి తమకు తమకు న్యాయం జరగాలని డిమాండ్ చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను నిష్పక్షపాతంగా ఎంపిక చేస్తామని ప్రకటించింది. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు గ్రామ పంచాయితీ స్థాయిలో ఐదుగురు తొ ఇండ్లు మంజూరు చేసేందుకు గ్రామస్త గ్రామపంచాయతీ స్థాయిలో ఇందిరమ్మ కమిటీ లను నియమించారు.పార్టీ సానుభూతిపరులతో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేశారు.మొదటి విడతగా వైరా నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. జూలూరుపాడు మండలానికి మొదటి విడతగా మండలంలో అనంతారం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి అర్హులైన లబ్ధిదారులు 85 ఇండ్లను మంజూరు చేశారు.దీంతో ఆ గ్రామంలో పూర్తిస్థాయిలో అందించినట్లయింది.మిగతా 23 పంచాయతీలకు గాను 480 ఇండ్లను కేటాయించారు. లబ్ధిదారుల ఎంపిక కోసం ఎల్ 1,ఎల్ 2,ఎల్ 3 లబ్ధిదారుల జాబితాను అధికారులు సిద్ధం చేశారు.లబ్ధిదారుల వివరాలు గ్రామ ఇందిరమ్మ కమిటీలకు అందటంతో అధికార పార్టీ నాయకులు ప్రలోభాలకు తెరలేపారు. ఐదుగురు సభ్యులతో ఏర్పాటైన ఇందిరమ్మ కమిటీ అర్హులైన ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో సొంత వ్యక్తులకు ఇల్లు కేటాయింపు,తద్వారా ఆర్థిక ప్రయోజనం పొందేందుకు జాబితాలో రోజు వారీగా మార్పులు చేర్పులు చేస్తూ కాలం సాగదీస్తూ వస్తున్నారు.నేటి వరకు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆమోదించిన లబ్ధిదారుల వివరాలు మండల పరిషత్ కార్యాలయానికి సగం గ్రామపంచాయతీ ల నుంచి కూడా అందనట్లుగా సమాచారం. నేటి నుంచి మండలంలో ఇందిరమ్మ లబ్ధిదారుల వెరిఫికేషన్ చేసేందుకు జిల్లా కలెక్టర్ ముగ్గురు అధికారులను నియమించారు. అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామపంచాయతీల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వివరాలను పరిశీలించేందుకు వెళుతుండడంతో అధికార పార్టీ నేతలు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.ఇండ్లు ఇప్పిస్తామని అమాయకులైన ప్రజలను ప్రలోభాలకు గురిచేసిన నేతల బండారం బయటపడుతుందని ఆందోళన అధికార పార్టీ నేతల్లో నెలకొంది. స్థానిక శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పేదల సంక్షేమానికి ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన కొనసాగుతోందని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో అవినీతి అక్రమాలకు చోటు లేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని పదేపదే ప్రకటిస్తున్నారు. ఇటీవల జూలూరుపాడు మండల పర్యటనకు విచ్చేసిన సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పార్టీకి చెందిన నాయకులు ఇండ్లను ఇప్పిస్తామని డబ్బులు తీసుకుంటే కఠినంగా వ్యవహరిస్తామని నాయకులను ఎమ్మెల్యే హెచ్చరించారు. ఎమ్మెల్యే మాటలను పట్టించుకోకుండా కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాల్లో తిరుగుతూ ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని ప్రజలను ప్రజల ప్రలోభాలకు గురి చేస్తున్నారని వార్తలు గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యేకు చెడ్డపేరు తీసుకురాకుండా నాయకులు వ్యవహరించాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తమ అభిప్రాయాన్ని పార్టీ వ్యక్తుల వద్ద వ్యక్తపరుస్తున్నారు.ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగే విధంగా అధికార యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# మనసుపెట్టి పని చేయండి

**ఫలితాలు... ప్రశంసలు వస్తాయి**

**సీసీఎస్ పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ**



**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)–** పోలీసు అధికారులు, సిబ్బంది మనసుపెట్టి పనిచేస్తే దానికి అనుగుణంగా ఫలితాలు వస్తాయని, పోలీసు ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు అందుకోవచ్చని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. ఈ నెల 26వ తేదీన తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్న జిల్లా సిసిఎస్ పోలీస్ అధికారులు సిబ్బందిని మంగళవారం తన కార్యాలయంలో అభినందించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణాను సమర్థవంతంగా అడ్డుకొని నిందితులను పట్టుకోవడంలో బాధ్యతగా విధులు నిర్వర్తించినందుకు గాను రాష్ట్ర డిజిపి నుంచి వీరికి ప్రశంసా పత్రాలను అందించారు. ఆంధ్రా–ఒరిస్సా అటవీ ప్రాంతాల నుండి అక్రమార్జనే ధ్యేయంగా ప్రభుత్వ నిషేధిత గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసినందులకు గాను రాష్ట్రంలోనే అధికంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందికి నగదు రివార్డులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఎవరైనా ప్రభుత్వ నిషేధిత గంజాయిని రవాణా చేసినా,విక్రయించినా,కొనుగోలు చేసినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గంజాయి అక్రమ రవాణా గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ ఇన్స్ పెక్టర్ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్, రామారావు, సిబ్బంది రవి, విజయ్, రామకృష్ణ, భాస్కర్, వెంకటనారాయణలు పాల్గొన్నారు.

# వాడవాడలా ఎర్రజెండాలను ఎగురవేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి**




**బూర్గంపాడు, సూర్య(మేజర్‌న్యూస్)–** మేడేను పురస్కరించుకొని వాడ వాడలా ఎర్ర జెండాలను ఎగురవేయాలని సిపిఎం జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని సారపాక సిపిఎం కార్యాలయంలో సిపిఎం మండల కమిటీ సమా వేశానికి రాయల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో నర్సారెడ్డి మాట్లాడుతూ మే డే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా వాడ వాడలా ఎర్రజెండాలను ఎగుర వేసి ఘనంగా నిర్వ హించాలని ఆయన అన్నారు. మేడేను ఘనంగా నిర్వహించి కార్మికుల కర్షకుల ఐక్యతను, కార్మికుల హక్కులను కాపా డుకునే విధంగా ప్రదర్శన ర్యాలీలు ఉండాలన్నారు. అదేవిధంగా సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బూర్గంపాడు మండలంలో ప్రతి గ్రామంలో పం చాయతీ కార్మికులు,ఆశా వర్కర్లు, అంగన్వాడి మధ్యాహ్నం భోజనం కార్మికులు ఆటో కార్మికులు హమాలీ కార్మికులు ప్లాంటేషన్ కార్మికులు ఐటిసి పిఎస్ పిడి ఎంప్లాయిస్ యూనియన్ కాంట్రాక్టు కార్మికులు పెద్ద ఎత్తున మేడే కార్యక్ర మాన్ని కార్మికులందరూ ఘనంగా నిర్వహించాలన్నారు. సారపాకలో ర్యాలీ ఉంటుందని, గ్రామాలలో జండా ఆవిష్కరణ కార్య క్రమం పూర్తిచేసుకుని ఉదయం 10 గంటలకు సారపాక సెంటర్‌కు రావాల్సిందిగా ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో భయ్యా రాము, అబిదా, కనకం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం.... రైతులకు మేలైన చట్టం : ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**భూభారతి చట్టం పై అవగాహన సదస్సు**





**భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం- జిల్లా కలెక్టర్**

**బూర్గంపాడు సూర్య (మేజర్‌న్యూస్ ) –** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన భూ భారతి 2025 చట్టంతో ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన, గిరిజనేతర రైతుల భూములకు భద్రత ఉంటుందని, ఏ రైతుకు అన్యాయం జరగదని ఆందోళనకు గురి కావద్దు అని, భూభారతి చట్టం రైతులకు మేలైన చట్టం అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.మంగళవారం మండల కేంద్రమైన బూర్గంపాడులోని వ్యవసాయ మార్కెట్ కమిటీలోని రైతు వేదికలో భూ భారతి చట్టం అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ గత బీఆర్ ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వల్ల రైతుల భూములకు భద్రత లేకపోవడంతో ఇబ్బందులకు గురి అయ్యారని ఆయన తెలిపారు. వీఆర్వో వ్యవస్థను గత ప్రభుత్వం తొలగించడం వల్ల ఎన్నో ఇబ్బందులు తలెత్తాయని ఆయన ఆరోపించారు. రైతులు సమస్య లను పరిష్కరించేందుకు ఈ చట్టాన్ని తీసుక రావడంతో పాటు, మళ్ళీ వీఆర్వో వ్యవస్థను తీసుకొచ్చి రైతుల భూములకు భద్రత కల్పించాల న్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని, ప్రజా ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా ఉండే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపా రు. రికార్డులలో తప్పుల సవరణలు, వారసత్వంగా వచ్చిన భూము ల రిజిస్ట్రేషన్ మ్యూటేషన్ తదితర సమస్యలను ఈ చట్టం ద్వారా పరిష్కరించుకోవచ్చు అని ఆయన అన్నారు.భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన తెలిపారు.అధి కారులు కూడా రైతులకు ఇబ్బందులు కలిగించ వద్దు అని ఆయన తెలిపా రు.భూ భారతిలో ఎలాంటి లోపాలు ఉన్నా తమ దృష్టికి తీసుకు వస్తే వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆయన అన్నారు.

భూ సమస్యల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టం 2025 తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళ వా రం బూర్గంపాడులోని రైతువేదికలో భూభా రతి చట్టం పై అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొని మాట్లాడారు.చట్టంలోని కీలక అంశాల గురించి రైతులకు వివరించారు. రైతుల మేలు కోరి ప్రభుత్వం చారిత్రక మార్పు తెచ్చిందని ఆయన అన్నారు.ఈ చట్టం ద్వారా భూమి హక్కులు, రికార్డు భద్రంగా ఉం టాయని ఆయన తెలిపారు. భూమి హక్కుల రికార్డులు భూ భారతిలో ప్రజలకు అందుబాటు లో ఉంటాయని ఆయన పేర్కొన్నారు.హక్కుల పూర్తి రికార్డు పారదర్శకంగా ఉంటుందని ఆయన అన్నారు. రికార్డులలో తప్పుల సవరణలు, వారసత్వంగా వచ్చిన భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ భూ సమస్యలకు ఈ చట్టం పరి ష్కారం చూపుతుందన్నారు. ప్రస్తుతం భూమి హ క్కు పట్టాలు ఉన్న రైతులు కొత్తగా దరఖాస్తు చే సుకోవాల్సిన అవసరం లేదన్నారు. రైతుల అం దరి భూములకు భూదార్ నెంబర్లను కేటాయించి రైతుల భూములు సరిహద్దులతో కూడిన చిత్ర పటాన్ని పట్టాదార్ పాస్ పుస్తకంలో పొందు పరచనున్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తు భూములకు సంబంధించి ఎలాంటి వివాదాలకు తావు లేక నకుండా క్షేత్ర స్థాయిలో పూర్తి విచా రణ చేపట్టిన అనంతరం రైతులకు కొత్త పట్టా దార్ పాస్ పుస్తకాలు అందించడం జరుగుతుం దన్నారు. ప్రభుత్వ భూముల్లో ఎన్నో ఏళ్ళ నుండి సాగు చేసుకుంటున్న సన్న, చిన్నకారు రైతులకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్రావు, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, ఏడీఏ తాతారావు, తహసీల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పిఓడబ్ల్యూ, పివైఎల్ నూతన కమిటీల ఎన్నిక




**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–** అశ్వారావుపేట మాస్ లైన్ ప్రజాపంథా కార్యాలయంలో మంగళవారం పిఓబ్ల్యు – పి వై ఎల్ జనరల్ కౌన్సిల్ సమావేశాలు బాడిస లక్ష్మణ్ రావు, కొమరం చిన్న లక్ష్మి ల అధ్యక్షతన నిర్వహించి నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సిపిఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు గోకినేపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ సమాజంలో మహిళలపై రోజు రోజుకు అత్యాచారాలు పెరిగిపోతున్నాయని స్త్రీలను సమాజంలో రెండవ తరగతి పౌరులుగా చూడ బడుతున్నారని మను ధర్మం పేరుతో సమాజంలో అసమానతలను పెంచి పోషిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు మాట్లాడుతూ సమాజంలో యువతరం మత్తులో జోగుతున్నారని విష సంస్కృతికి లోనై సామాజిక స్పృహను కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పిఓడబ్ల్యూ, పివైఎల్ నూతన కమిటీలను ఎన్నుకున్నారు. పి ఓ డబ్ల్యు అధ్యక్షురాలుగా గోకినేపల్లి గంగ, ఉపాధ్యక్షురాలుగా కంగాల వీరమ్మ, కార్యదర్శిగా కంగాల భూలక్ష్మి, కోశాధికారిగా కొమరం చిన్న లక్ష్మి, సహాయ కార్యదర్శిగా పూసం శారదలను ఎన్నుకున్నారు. అదే విధంగా పివైఎల్ మండల నూతన అధ్యక్షుడిగా కారం మల్లేష్, కార్యదర్శిగా కుంజా అర్జున్, కోశాధికారిగా కంగల వెంకటేష్ ఎన్నుకోవడం జరిగింది.

# జర్నలిస్టుల అక్రిడేషన్ల సమస్యకు త్వరలో పరిష్కారం

## =టియుడబ్ల్యుజె (ఐజెయు) నేతలతో మంత్రి పొంగులేటి



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడేషన్ల సమస్యకు త్వరలో పరిష్కారం చూపుతా మని రాష్ట్ర సమాచార ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.రాష్ట్ర కమిటి పిలుపుమేరకు జర్నలిస్టులు ఎదుర్కో ంటున్న ప్రధాన సమస్యలపై టియుడబ్ల్యుజె (ఐజెయు) ఖమ్మం జిల్లా కమిటి ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు మంగళవారం సాయంత్రం ఖమ్మం నగరంలోని సర్దార్ పట్టేల్ స్టేడియం హెలిప్యాడ్ వద్ద మంత్రి పొంగులేటికి వినతిపత్రాన్ని అందజేశారు.అక్రిడేషన్ల గడువు పూర్తి అయ్యి పది నెలలు పూర్తి అయినప్పటికి ఇంకా కొత్త అక్రిడేషన్ల కార్డులను మంజూరు చేయకపోవడంపై మంత్రి స్పందిస్తూ కొత్తగా అక్రిడేషన్ల జారీపై మార్గదర్శకాలను తయారు చేసేందుకు ఒక కమిటిని ఏర్పాటు చేయగా ఆ కమిటి నివేధిక ను కూడా అందజేసిందని, ఆ నివేదికను పరిశీలించి ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు.ఈ నివేధకంపై ఇంకా ఏమైనా ఉంటే అందరితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, హెల్త్ కార్డులు,ఇళ్ళ స్థలాలు ఇతరాత్ర సమస్యలపై త్వరలో జర్నలిస్టు సంఘాలతో కూడా సమావేశం అవుతామన్నారు.ఈ సందర్భంగా టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ పలు సమస్యలను మంత్రి ద్రష్టికి తీసుకేళ్ళారు.గత 60 సంవత్సరాలలో జర్నలిస్టుల వృత్తి నిర్వహణకు సంబంధించి అనేక కమిటీలను, సంక్షేమ కార్యక్రమాలను సాధించుకుందని అయితే గత పదేళ్ల కాలంలో అవి సరిగ్గా అమలు కాకుండా పోయాయని వీటన్నిటినీ సరిదిద్ది జర్నలిస్టులు, మీడియా సంస్థలు స్వేచ్ఛగా పనిచేసే వాతావరణం కల్పించవలసిందిగా కోరారు . తెలంగాణ స్టేట్ లెవెల్ మీడియా అక్రెడిటేషన్ కమిటీ , తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ ఫండ్ కమిటీ. వేజ్ బోర్డు సిపార్సుల అమలును పర్యవేక్షించే త్రైపాక్షిక కమిటీ. జర్నలిస్టులపై దాడుల నిరోధక హైపవర్ కమిటీ లను అధికారికంగా ఏర్పాటు చేయాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేస్తున్న మాదిరిగా లిజర్నలిస్ట్స్ హెల్త్ స్కీమ్ ను సమర్ధవంతంగా అమలు చేయాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సమస్యను కూడా సత్వరమే పరిష్కరించాలని కోరారు.ఖమ్మం నియోజక వర్గంలో కొన్ని దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలకు సంబంధించి గత ప్రభుత్వం " స్థంభాద్రి జర్నలిస్టు హౌజింగ్ సోసైటి"కి 23.2 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ అనాటి మంత్రి వర్గం తీర్మాణం చేసి జీవోలను కూడా వెలువరించాయి.కావున స్థంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సోసైటికి కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని వెంటనే సోసైటికి అప్పగించే విధంగా తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేయగా దానికి మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందించి త్వరలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం గుర్తింపు పొందిన యూనియన్ లతో సమావేశం అవుతామన్నారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజెయు)జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,రాష్ట్ర కమిటి సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు,జిల్లా ఉపాధ్యక్షులు మైనోద్దిన్, సీనియర్ జర్న లిస్టు ,ఆంధ్రజ్యోతి బ్యూరో చీఫ్ నలజాల వెంకట్రావ్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేన్ ఉపాధ్యక్షులు మామిడాల భూపాల్ రావు, జనార్ధనాచారి, సూర్య పత్రిక బ్యూరో పసుపులేటి సత్యనారాయణ, నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, మేడి రమేశ్, కళ్యాణ్, గోసుల నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# లాటరీ ద్వారా పారదర్శకంగా మూతబడిన 2 బార్ల కేటాయింపు ఖరారు

## – జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

లాటరీ పద్దతి ద్వారా పారదర్శకంగా జిల్లాలో మూతబడిన 2 బార్ల లైసెన్స్ దారులను ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మూతబడిన రెండు బార్ లకు సంబంధించి లైసెన్స్ దారుల ఎంపిక ప్రక్రియలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. జిల్లాలో మూతబడిన రెండు 2బీ బార్లకు 112 మంది అభ్యర్థుల ద్వారా 145 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తుదా రుల సమక్షంలో పారదర్శకంగా లాటరీ పద్ధతిన బార్ల లైసెన్స్ దారుల ఎంపిక చేశామని అన్నారు. బార్ల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. లాటరీ ద్వారా సీరియల్ నెంబర్ 13 కు సంబంధించి జుట్టుకొండ లక్ష్మీ నారాయణ, సీరియల్ నెంబర్ 135 కు సంబంధించి గుండవరం రాజేశ్వర రావు లను లైసెన్స్ దారులుగా ఎంపిక చేసినట్లు, వీరు ప్రభుత్వం నిర్దేశించిన ఎక్సైజ్ టాక్స్ వెంటనే చెల్లించి కన్ఫర్మేషన్ లెటర్ తీసుకోవాలని సూచించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ జి. జనార్ధన్ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వై. వేణుగోపాల్ రెడ్డి, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బి. కృష్ణ, ఎక్సైజ్ అధికారులు, దరఖాస్తు దారులు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.
















# ఇంటర్మీడియట్ లో వెలాసిటీ కళాశాల కృష్ణ సాయి కీర్తికు రాష్ట్ర స్థాయి ర్యాంక్

## -ఘనంగా సన్మానించిన 50 డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**





ఖమ్మం నగరంలోని 50 డివిజన్ కు చెందిన గంజినబోయిన కృష్ణ సాయి కీర్తి కు ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించింది. వెలాసిటీ కళాశాలలో బైపిసి విభాగంలో 991 మార్కులు సాధించింది. ఆమె తల్లిదండ్రులు గంజినబోయిన వెంగయ్య బి నాగమణి. అత్యధికంగా రాష్ట్ర స్థాయిలో 991 మార్కులు సాధించడంతో మంగళవారం 50 డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ శాలువాతో ఘనంగా సన్మానించారు. స్వీట్లు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. పోటీ పరీక్షల్లో మరింత ప్రతిభ కనబరిచి ఉన్నత స్థానాన్ని పొందాలని కార్పొరేటర్ ఆకాంక్షించారు. తల్లిదండ్రులను సైతం ప్రత్యేకంగా అభినందించారు. ఆమె ఉన్నత చదువులకు తన వంతు సహాయం చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ %ు% ప్రిన్సిపాల్ శెట్టి లక్ష్మణ్ రావు, కరస్పాండెంట్ ముల్లోలు రవి ,విద్యార్థిని కుటుంబ సభ్యులు, డివిజన్ వాసులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**



ఖమ్మం జిల్లా నాయి బ్రాహ్మణ ఐక్యవేదిక ద్వారా జిల్లా నాయి బ్రాహ్మణ నూతన కమిటీ ని మంగళవారం ఎన్నుకున్నారు. నాయి బ్రాహ్మణ జిల్లా కమిటీలో మధిర మండలం నుండి ప్రధాన కార్యదర్శిగా రెండవసారి ఆలేటి సత్యనారాయణ జిల్లా నాయి బ్రాహ్మణ సంఘ గౌరవ సలహాదారులుగా లింగంపల్లి అప్పారావు వర్కింగ్ ప్రెసిడెంట్గా గుండె మెడ వెంకటేశ్వర ఎన్నికైనందుకు మధిర మండల నాయి బ్రాహ్మణ సంఘం శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ శ్రీజ

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

తుమ్మలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారుల జాబితాలను అడిషనల్ కలెక్టర్ పి శ్రీజ మంగళవారం పరిశీలించారు.దరఖాస్తులు ఎన్ని వాటిలో గ్రామసభ ద్వారా ఆమోదించినవి ఎన్ని అభ్యంతరాలు ఏమైనా ఉన్నాయా అని గ్రామ ప్రత్యేక అధికారిని అడిగి తెలుసు కున్నారు.ప్రస్తుతం ఇందిరమ్మ కమిటి ఆమోదించిన 29 మంది లబ్ధిదారుల వివరాలు ప్రకారం అమే ప్రతి ఇండ్లను తిరుగుతూ పరిశీలించారు.అమే వెంట ఎంపీడీఓ రోజా రాణి ఉన్నారు.



# అర్హులకే ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించాలి...

## -కాంగ్రెస్ అధికారం చేపట్టి ఏడాదిన్నర అవుతున్న సంక్షేమ పథకాలు అమలు కావడం లేదు...

## -సిపియం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : అర్హులకే ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించాలని సిపియం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ సీపీఎం ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన తమకు ఇళ్ళు కేటాయించాలని 300 మంది మహిళలు పెద్ద ఎత్తున మండల పరిషత్ కార్యాలయంకు ఎర్రజెండాలతో తరలివచ్చారు. ఈ సందర్భంగా సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో బండి రమేష్ మాట్లాడారు. మండలంలోని పలు గ్రామాల్లో అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో పేర్లు లేకుండా అధికార పార్టీ నాయకులు తమకు అనుకూలంగా ఉన్నవారికి ఇళ్ళు ఎంపిక చేయ దం దుర్మార్గం అన్నారు. భూములు, ఇంతకుముందే ఇల్లు ఉన్నవారికి మరల ఇల్లు కేటాయించడం మంచి పద్ధతి కాదన్నారు. పార్టీల వారీగా చూడకుండా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. పోలేపల్లి గ్రామంలో పేద రైతుల భూములు లాక్కోవాలని చుస్తే సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న కేబుల్ బ్రిడ్జి నిర్మాణంలో సుమారు 150 మంది ఇల్లు కోల్పోయారని వారికి ఎటువంటి హామీ ఇవ్వకపోగా ఆ 150 మందికి లాభం చేకూరుస్తానని అధికార పార్టీ నాయకుడు ఒక్కొక్కరి దగ్గర 20 వేల రూపాయలు వసూలు చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. అధికార పార్టీ నాయకుడి అవినీతిపై మంత్రి విచారణ చేపట్టి అతనిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా పెన్షన్ నాలుగు వేల రూపాయలు అవ్వలేదని,వికలాంగులకు 6 వేలు పెంచలే దని,కొత్త పెన్షన్లు మంజూరే చేయటం లేదని,మహిళలకు నెలకు 2500 ఎటుపో యాయని,గ్యాస్ 400కి ఇస్తామన్నారని, 950 రూపాయలకు అడ్పదుచులు కొంటు న్నారని,2 లక్షల రుణమాఫీ ఎటుపోయిందని, రైతుబంధు కూడా రైతు లందరికీ పడటం లేదని విమర్శించారు.ఎన్నో హామీలతో అధికారంలో కొచ్చిన



కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం దారుణమ న్నారు. గతంలో మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా చేసిన కేసీఆర్ బాటలోనే,కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నడుస్తుం దని విమర్శించారు.ఐదు వేల కోట్ల రూపాయలు కేటాయిస్తే రాష్ట్రంలోని పేదలందరికీ ఇళ్లు నిర్మించవచ్చని,రాష్ట్ర ప్రభుత్వానికి 5 వేలు కోట్లు పెద్ద సమస్య కాదని కానీ పేదలకు ఇళ్ళు నిర్మించకుండా,కార్పోరేట్ శక్తులకు అండగా ఉంటుందని విమర్శించారు. పేదలను నిరుపేదలుగా చేయడమే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యంగా ఉందని విమర్శించారు.అసెంబ్లీ, పార్లమెంట్ లో కమ్యూనిస్టుల బలం లేకపోవడం వల్ల వారికి అనుకూ లంగా చట్టాలు చేసుకుని ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని విమర్శిం చారు.తమ హక్కుల సాధనకై ప్రతి ఒక్కరూ రోడ్డు ఎక్కాలని ఆందో ళనలు,పోరాటాలు చేయాలని ప్రజా ఉద్యమాల్లో పాల్గొని తమ హక్కులు సాధించుకోవాలని విజ్ఞప్తి చేశారు.సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు యర్రా శ్రీనివాస్ మాట్లాడుతూ... ఖమ్మం రూరల్ మండలం జిల్లాలోనే పెద్ద మండలం అని ఇక్కడ అనేక సమస్యలు తాండవిస్తున్నాయని ఈ మండలం పై అధికారులు,మంత్రి పొంగిలేటి ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరించాలని కోరారు.అర్హులకు ఇళ్ళు కేటాయించకపోతే సీపీఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నండ్ర ప్రసాద్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్, మండల నాయకులు పొన్నెకంటి సంగయ్య, పి.మోహన్ రావు, వడ్లమూడి నాగేశ్వరరావు,భూక్య నాగేశ్వరరావు, కొప్పుల ఉపేందర్, పెండ్యాల సుమతి, యామిని ఉపేందర్, నందిగామ కృష్ణ, గాయత్రి, సావిత్రి, మడిపల్లి వెంకన్న, పెంట్యాల నాగేశ్వరరావు,కొండం కరుణాకర్, చావా నాగేశ్వరరావు, పగిడిపల్లి వెంకట్రావు, ఉపేందర్,గుడిబోయిన అరవింద్, అర్వపల్లి శ్రీను, మద్ది వెంకటరెడ్డి, నందిగామ నాగరాజు, దుండగల రాంబాబు, వెంకటేశ్వర్లు, జింక బాలరాజు, పొన్నం భాస్కర్, లాల్ బాబు, ఏపూరి వర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దీక్ష,ధర్నా జయప్రదం చేయండి

## - నేడు హెడ్ ఆఫీస్ ముందు నిరసన,- సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ.

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని, వైద్య సౌకర్యాలు కల్పించాలని తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు సింగరాణి హెడ్ ఆఫీస్ ముందు సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నేడు జరుగు నిరసన దీక్ష మరియు ధర్నా ను జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) అనుబంధ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (పీ ఎస్ సి డబ్ల్యు యు) సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (ఎస్ ఎస్ సి కె ఎస్) ఆధ్వర్యంలో కిష్టారం ఓసి, సమంత క్యాంప్ లో ప్రచారం నిర్వహించి గ్రూప్ మీటింగ్ లు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రగతిశీల సింగరేణి కాంటాక్ట్ వర్కర్ సీనియర్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అమర్లపూడి శరత్, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బి .మధులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏకైక పెద్ద పరిశ్రమగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థ అయినా సింగరేణి లొ కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను నిరంతరం దోపిడీ చేస్తున్నారని, కార్మిక చట్టాలను సింగరేణిలో అమలు కానీయటం లేదని, కోల్ ఇండియా ఒప్పందం రావలసిన హై పవర్ కమిటీ వేతనాలను సైతం అమలు




చేయట్లేదని వారు అన్నారు. కార్మికుల శ్రమను దోచుకుంటూ లాభాలు సంపాదిస్తున్నారని, ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన కాంట్రాక్ట్ కార్మికుల జీవితాలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడ అన్న చందంగా మారాయని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు ఒక్క పైసా కూడా పెరగలేదని ఈ క్రమంలో సింగరేణి లో కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యమై కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు నిరసన దీక్ష మరియు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని దీనికి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో రవి, వెంకటేష్, కట్ల ప్రసాదు, గిగా సురేష్, ప్రకాష్, నాగేష్, శ్రీనివాస్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు నిర్వహించనున్న శ్రీ మహాత్మా బసవేశ్వర జయంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి...

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం (సూర్య బ్యూరో): నేడు (ఏప్రిల్ 30) ఉదయం 9.00 గంటలకు కలెక్టరేట్ లో నిర్వ హించు శ్రీ మహాత్మా బసవేశ్వర జయంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రక టనలో తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం శ్రీ మహాత్మా బసవేశ్వర జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించనున్నట్లు, ఏప్రిల్ 30న ఉదయం 9.00 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో వారి చిత్రపటానికి పూలమాలాంకరణ జరుగుతుందని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ కులస్థులు, కుల సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రాత్రిపూట వేళలో వాహనదారులు జాగ్రత్తలు పాటించండి

## -బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పోట్రు ప్రవీణ్



కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఏప్రిల్ 29 : మండలంలో వాహనదారులు రాత్రి వేళలో జాగ్రత్తలు పాటించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోట్రు ప్రవీణ్ తెలిపారు అం దులో భాగంగా మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ రాత్రిపూట సమ యంలో రహదారుల పైన పశువులు నిద్రిస్తూ ఉంటాయని ప్రతి ఒక్క వాహనదారులు అతివేగంగా వస్తూ నిద్రిస్తున్న పశువులను ఢీకొట్టడంతో వారు అక్కడికక్కడే వారు తీవ్రమైన ప్రమాదాలకు గురవుతూ నిండు ప్రాణాలు వదులుచున్నారని అటువంటి ఘటనలు ఇప్పటికీ ఎన్నో చూసానని ఆయన మనోవేదనకు గురయ్యారు రోడ్డు ప్రమాదంలో వారు మృతి చెందటం పట్ల మరణించిన కుటుంబాలలో విషాదం తప్ప మరి ఏమి మిగలదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా రాత్రిపూట వేలలో వాహనదారులు చాలా జాగ్రత్తగా వాహనాలు నడుపుతూ సురక్షితంగా వారు వారి గృహాలు చేరుకొని వారి వారి కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలని ప్రవీణ్ తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ శ్రీజ



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్) తుమ్మలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ది దారుల జాబితాలను అడిషనల్ కలెక్టర్ పి శ్రీజ మంగళవారం పరిశీలించారు.దరఖాస్తులు ఎన్ని వాటిలో గ్రామసభ ద్వారా ఆమోదించినవి ఎన్ని అభ్యంతరాలు ఏమైనా ఉన్నాయా అని గ్రామ ప్రత్యేక అధికారిని అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం ఇందిరమ్మ కమిటి ఆమోదించిన 29 మంది లబ్దిదారుల వివరాలు ప్రకారం అమే ప్రతి ఇండ్లను తిరుగుతూ పరిశీలించారు.అమే వెంట ఎంపీడీఓ రోజా రాణి ఉన్నారు.

సూర్య

బుధవారం 30 ఏప్రిల్ 2025

## విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్స్ 4,000 వేల కోట్ల రూపాయలను తక్షణమే విడుదల చేయాలి

**-జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం జిల్లా కలెక్టర్ మూజామ్మిల్ ఖాన్ కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి తో కలిసి జాతీయ బీసీ సంక్షేమ సం ఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ వినతిపత్రాన్ని అందజేశారు, అనంతరం వారు మాట్లాడుతా విద్యార్థుల బకాయి స్కాలర్షిప్స్ నీ వెంటనే చెల్లించాలని, విదేశీ విద్యా పథకానికి అప్లై చేసుకున్న విద్యార్థుల స్కాలర్షిప్స్ కూడా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆదేశాలతో జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమ్మాని నిర్వహించడం జరిగిందనీ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ పార్టీ విద్యార్థులను నిర్లక్ష్యం చేసిందని,బి.సి.ఎస్సీ.ఎస్టీ, ఈ బి.సి విద్యార్థులకు స్కాలర్షిప్స్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే అమలులోకి తీసికువచ్చింది కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా విద్యార్థుల స్కాలర్షిప్స్ ఇవ్వడం లేదని అన్నారు, 3సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న విద్యార్థుల 4000 వేల కోట్ల స్కాలర్షిప్స్ తక్షణమే చెలించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలోమహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి సుగుణ,ఖమ్మం టౌన్ అధ్యక్షుడు గద్దె వెంకటరామయ్య,ఖమ్మం పార్లమెంట్ ఇండిపేడెంట్ అభ్యర్థి ఎస్ కె,రసూల్, కేతనబోయేన నాగయ్య,సతీష్ జానీపాషా తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## నిరంతరం విద్యుత్ సరఫరా లక్ష్యంతో ముందుకు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

నిరంతరం విద్యుత్ సరఫరా అందించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు కూసుమంచి ఏడీ కోక్యానాయక్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో లోవోల్టేజ్ సమస్యను నివారించేందుకు నూతన ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా విద్యుత్ సేవలు మరింత మెరుగ్గా పని చేసేందుకు కొత్త ట్రాన్స్ ఫార్మర్ లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ అంతరాయం లేకుండా వినియోగదారుల కోసం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈదురు గాలుల సమయంలో ప్రజలు అప్రమతంగా ఉండాలని అన్నారు. విద్యుత్ ను పోదుపుగా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, -నేలకొండపల్లి ఏఈ కె.రామారావు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కమిటీ లిచ్చిన జాబితా పై క్షేత్ర స్థాయిలో విచారణ



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక కోసం మండల గెజిటెడ్ అధికారులు విచారణ ను క్షేత్ర స్థాయిలో మంగళ వారం ప్రారంభించారు. మండలం లోని నాచేపల్లి,సుర్దేపల్లి తదితర గ్రామాలలో ఇరిగేషన్ డీఈఈ మన్మధరావు,ఆర్అండ్ ఏఈ పృధ్వీ, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ,ఇరిగేషన్ ఏఈ నరేష్, రుత్విక్రెడ్డి లు క్షేత్ర స్థాయిలో చెక్ లిస్ట్ ను చేపట్టారు. ఇందిరమ్మ కమిటీలు ఇచ్చిన జాబితా ఆధారంగా ప్రతీ ఇంటికి వెళ్లి క్షేత్ర స్థాయిలో పరిసరాలను పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం ఇళ్లు ఏ పరిస్థితిలో ఉంది...గోడలు ఏ విధంగా నిర్మించారు. అంతే కాకుండా పరిసర ప్రాంతాలలో లబ్దిదారుల గురించి ఆరా తీస్తున్నారు. లబ్దిదారులు చెప్పిన వివరాలు వాస్తవమా కాదా అనే విషయంలో క్షేత్ర స్థాయిలో అన్ని కోణాలలో పరిశీలన చేస్తున్నారు. ఆయా గ్రామాలలో జరిగే సర్వే ను ఎంపీడీఓ యం.యర్రయ్య పర్యవేక్షిస్తున్నారు.

## అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యతగా ప్రజా ప్రభుత్వం పాలన....

**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**-జూన్ 2న యువతకు రాజీవ్ యువ వికాసం పథకం అమలు**

**-నేలకొండపల్లి మండలంలో పర్యటించి రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యతగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి వర్యులు నేలకొండపల్లి మండలంలో పర్యటించి నాచేపల్లి గ్రామంలో కొత్త కొత్తూరు నుండి వల్లభి వరకు ప్లాన్ నిధులు 40 లక్షలతో చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులకు, సుర్దేపల్లి గ్రామంలో సుర్దేపల్లి నుండి కిష్టారం హై లెవెల్ బ్రిడ్జి వరకు 35 లక్షలతో చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత పాలకుల వైఫల్యాల కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదల అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత నిస్తూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని అన్నారు. ఆర్థిక వ్యవస్థను బాగు చేసుకుంటూ, పేదవాడి కష్టాలు తీర్చేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు మన మధ్యలో ఉన్నాయని అన్నారు. రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేశామని అన్నారు. రాబోయే రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2న యువతకు రాజీవ్ యువ వికాసం క్రింద స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తామని అన్నారు. వరదల వల్ల ఇబ్బందులు పడకుండా 40 లక్షల రూపాయలతో కొత్త కొత్తూరు నుండి వల్లభి వరకు సిసి రోడ్డు నిర్మించుకుంటున్నా మని, రాబోయే 45 రోజుల గడువు లోగా ఈ పనిని పూర్తి చేసుకుంటామని అన్నారు. వరదలకు దెబ్బతిన్న రోడ్డులో పూర్తి స్థాయిలో పనులు చేశామని, గ్రామాలలో అవసరమైన చోట్ల నూతన రోడ్ల నిర్మాణం పూర్తి చేసామని, పెండింగ్ ఉన్న చిన్న రోడ్డు పనులు కూడా భవిష్యత్తులో పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఈఈ యుగంధర్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం అవగాహన సదస్సు




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

రైతుల భూములకు తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన భారతి చట్టం మేలు చేస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ నేత మట్ట దయానంద్ అన్నారు. తెలంగాణ భూ భారతి (భూమి హక్కు) చట్టం2025 అవగాహన సదస్సుని మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నేత మట్ట దయానంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కల్లూరు ఆర్డీవో రాజేందర్ మాట్లాడుతూ... భూ భారతి చట్టంతో భూ సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించుకోవచ్చని తెలిపారు. సాదా బైనమాలు సైతం ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు. జూన్ నెల నుంచి తాసిల్దార్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో భూ భారతీ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై అవగాహన కల్పించి దరఖాస్తులను పరిష్కరించే విధంగా ప్రణాళికలో సిద్ధం చేస్తున్నామని తెలిపారు. భూ భారత్ తో 90శాతం భూ సమస్యలు తాసిల్దార్ పరిష్కారం లభిస్తుందని తెలిపారు. భూ సమస్యలు ఆర్డిఓ కలెక్టర్ కి ఆపిల్ చేసుకోవచ్చని తెలియజేశారు. భూ భారతి చట్టం రైతులకు ఉపయోగకరమని భూ భారతి చట్టం ఉపయోగాలు, సమస్యల పరిష్కార మార్గాలను వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీవో రాజేందర్, తాసిల్దార్ గంట ప్రతాప్, ఎంపీడీవో అన్నపూర్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, సోమరాజు సీతారామారావు, రాజబోయిన కోటేశ్వరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, గూడూరు మాధవరెడ్డి, పసుమర్తి విశ్వనాథ్, మాలోతు రాధాకృష్ణ, అలుగోజు చిన్నస్వామి, బొర్రా కోటేశ్వరావు, మిట్టపల్లి కిరణ్ కుమార్, గోగినేని రమేష్, పోతురాజు కిషోర్,వంగా నిరంజన్, గాయం శ్రీను, ఆదినారాయణ, సుబ్బారావు, బల్లి కాసులు, ప్రకాష్, మల్లెల రాజా, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు,

## 57 డివిజన్లో ఢిల్లీ బృందం సర్వే



**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

ఖమ్మం నగరంలోని 57వ డివిజన్లో ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర బృందం మంగళ వారం సర్వే చేసింది. స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా ఢిల్లీ ప్రతినిధులు డివిజన్లో సర్వే చేశారు. కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ మహమ్మద్ రఫీదా బేగం ముస్తఫా, డివిజన్ వాసులు పాల్గొన్నారు.

## కాశ్మీర్లో చనిపోయిన భారతీయులకు నివాళులు..



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

కాశ్మీర్ ప్రాంతంలోని పేహాల్గా వద్ద ఉగ్రవాదుల కాల్పుల్లో మరణించిన భారతీయుల మృతి చెందిన విషయం విదితమే. మండలంలోని చిన్నగోపతి గ్రామంలో వారి ఆత్మ శాంతి కోసం కొవ్వొత్తుల తో ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ పొట్లపల్లి. శ్రీనివాసరావు,సామాజిక సేవా కార్యకర్త దునుకు వేలాద్రి,బండారు. కృష్ణ,కోవిన్నిశంకర్,జిల్లా మహేష్,సవళ్ల నాగేశ్వరావు,లింగాల ఏసు రత్నం,పుల్లయ్య పాల్గొని మృతుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ...ప్రపంచ దేశాల్లో భారత దేశం శాంతియుత విధానాలతో ముందుకు పోతుందని పాకిస్తాన్ దేశ ప్రజల సపోర్ట్ తో ఉగ్రవాదులు రెచ్చిపోతున్నారని వారి విధానాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో పొట్లపల్లి అప్పారావు,ఇంజం వెంకయ్య,పుల్లయ్య ,యూత్ పిల్లలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రయాణికులు అప్రమత్తంగా ఉండండి

## - అనుమానిత వ్యక్తుల సమాచారం ఇవ్వండి, - రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్ టిఎస్ఆర్.కృష్ణ





కొత్తగూడెం క్రైమ్, సూర్య(మేజర్ న్యూస్)– దూర ప్రాంతాలకు ప్రయాణించేందుకు రైల్వే స్టేషన్ కు వచ్చే ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్ టిఎస్ఆర్.కృష్ణ సూచించారు. మంగళవారం కొత్తగూడెం (బీడీసీఆర్) రైల్వే స్టేషన్ పరిధిలోని ప్రయాణికుల భద్రత, రైళ్లలో ప్రయాణించేటప్పుడు అకస్మాత్తుగా అగ్ని ప్రమాదాలు జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో మాదక ద్రవ్యాల వినియోగం, రవాణాపై తనిఖీలు నిర్వహించారు. రైళ్ళు వస్తూ పోతున్న సమయంలో రైల్వే ట్రాక్లను దాటడం వంటివి చేయొద్దంటూ అవగాహన కల్పించారు. రైల్వే స్టేషన్లో ఉన్న సమయంలో, రైళ్లల్లో ప్రయాణించే సమయంలో అనుమానిత వ్యక్తులు తారసపడితే ఆర్పీఎఫ్ పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ప్రయాణాలు చేసే సమయంలో తమ వెంట తీసుకువచ్చిన లగేజీలను పరిరక్షించుకోవాలని సూచించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా కొత్తగూడెం (బీడీసీఆర్) రైల్వే స్టేషన్లో ఉన్న ప్రయాణికులను తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంత భద్రంగా ప్రయాణాలు మొదలు~ఎడతారో అంతే భద్రంగా వారి వారి గమ్యస్థానాలు చేరుకునేందుకు ఆర్పీఎఫ్ పోలీసులు ప్రయాణికులకు సహకరిస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్పీఎఫ్ సబ్ ఇన్స్పెక్టర్ మట్టే సాయి, ఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల్లో 139వ మేడే వేడుకలు నిర్వహించాలి

## –సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు పిలుపు




జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – మండలంలోని గ్రామాల్లో 139వ మే డే వేడుకలను ఘనంగా నిర్వహించాలని సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం ఏఐటీయూసీ గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గం అనేక పోరాటాలతో సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శించారు. 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చే విధానానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం మే డే వేడుకలను నిర్వహించి కేంద్ర ప్రభుత్వ తీరును ఎండగట్టాలన్నారు. కార్మిక చట్టాలను రద్దుచేస్తూ,పనిగంటలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 12 గంటలుగా మార్చేందుకు కేంద్రం లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చిందని ఆరోపించారు. దేశ సంపదను అంబానీ,ఆదానిలకు దోచిపెడుతున్నారని, దేశంలో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా వారికి కనీసం పని భద్రత లేదని నాలుగు లేబర్ కోడ్ ల అమలు వల్ల కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారబోతునందున కార్మిక వర్గం పోరాడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, నిరుపేద ఆటో కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం చట్టాన్ని కేంద్రం అమలు చేయాలని చేసారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఎస్కె చాంద్ పాషా,గౌరవాధ్యక్షులు గుడి మెట్ల సీతయ్య,ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పత్తిపాటి మహేష్, ఆటో వర్కర్ యూనియన్ మండల కార్యదర్శి నిమ్మటూరి లచ్చయ్య, పటేల్,అశోక్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

---

# భూ భారతి చట్టం రైతుల భూములకు రక్షణ కవచం లాంటిదని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్




కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఏప్రిల్ 29 : రైతులందరూ భూభారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలని అప్పుడే భూసమస్యలకు పరిష్కారం లభిస్తుందని సత్తుపల్లి మహిళా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు కల్లూరు మేజర్ గ్రామంలోని డి యన్ పీ ఫంక్షన్ హాల్ లో భూభారతి పై మంగళవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అతిథి గా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని,ఈ చట్టంతో సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించుకోవచ్చన్నారు,పెండింగ్లో ఉన్న సాదా బైనామాలు సైతం భూభారతిలో పరిష్కారం చేసుకోవచ్చన్నారు జూన్ నెల నుంచి తహసీల్దార్లు మండలంలోని ప్రతీ గ్రామంలో భూభారతి సదస్సులు నిర్వహించి రైతులకు భూసమస్యల పై అవగాహన కల్పించి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తారని రైతులు తమ భూములను ఆన్ లైన్లో చూసుకునే అవకాశం ఉంటుందన్నారు.గతంలో ఏదైనా భూ సమస్యలు వస్తే కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని భూ భారతితో 90శాతం తహసీల్దార్ వద్దే పరిష్కారం అవుతాయని తెలిపారు లేదంటే ఆర్డీవో,కలెక్టర్లకు అప్పీల్ చేసుకోవచ్చన్నారు,భూసమస్యల పరిష్కారా నికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టం పై అవగాహనను ఏర్పరచుకోవాలని, దీనిని పూర్తిస్థాయిలో ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి కల్లూరు కల్లూరు మండలం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర శేషగిరిరావు పసుమర్తి చంద్రరావు ఆర్డీవో రాజేంద్ర గౌడ్ తాసిల్దార్ పులి సాంబశివుడు ఆర్ ఐ లు ఉమా మహేశ్వరరావు సుజాత సిబ్బంది ఉబ్బన నాగేశ్వరరావు ఎంపీడీవో చంద్రశేఖర్ రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు రెండు సంఖ్యలో పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు నకిలీ టీ.ఆర్.లు

## –విజిలెన్స్ అధికారులు విచారణ

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)– అశ్వాపురం మండల వ్యవసాయ శాఖ పరిధిలో పత్తి కొనుగోలు విషయంలో టి ఆర్ లు కాటన్ ట్రేడర్స్ కి ఇవ్వటానికి ఏ ఈ ఓ సాయి సంతన్ కుమార్ నిరాకరించారు. పక్క మండలం బూర్గంపాడు నుండి అక్కడి టి ఆర్ లు తీసుకొని కలర్ జిరాక్స్ తో అశ్వాపురం మండలంలోని ఓ ట్రేడర్ కి ఏఈఓ సహకరించి నకిలీ టీఆర్ఎస్ ఏఈఓ జారీ చేయటంతో సంబంధిత ట్రేడర్స్ అవినీతికి పాల్పడిన విషయం బహిర్గతం కావడం, పత్రికల్లో కథనాలు రావడం జిల్లా మార్కెటింగ్ ఉన్నతాధికారులు ఈ విషయంపై విచారణ చేయమని ఆనాడు వ్యవసాయ శాఖ అధికారిని ప్రత్యేకంగా నియమించి విచారణ చేయటానికి ఆదేశించారు. నివేదిక ఆధారంగా ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు మంగళవారం రామచంద్రపురం గ్రామంలో సుమారు 12ను మంది రైతులను విచారణ చేయవలసి ఉండగా, కేవలం ఐదుగురు రైతుల నుండి, రైతు పండించిన భూమి వివరాలు, కౌలు భూమా, పట్టా భూమా, పత్తి దిగుబడి ఎంత, కొనుగోలు చేసిన బయ్యర్ ఎవరు, చెల్లించిన నగదు ఎంత, పలు వివరాలను రైతుల ద్వారా వాంగ్మూలం తీసుకున్నారు. కార్యక్రమంలో వరంగల్ విజిలెన్స్ సిఐ,సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# గ్రామదేవతల ఆరాధన తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం

## –టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు





లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని తెలగ రామవరం గ్రామపంచాయతీ హరిజన వాడలో నూతనంగా కొలువైన ముత్యాలమ్మ తల్లిని, బొడ్రాయి లను టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలంత సుభిక్షంగా ఉండాలన్నారు. గ్రామ దేవతలను ఆరాధించడం మన తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయాలన్నారు. గ్రామ దేవతల ఆశీస్సులు ఇక్కడి ప్రజలకు ఎల్లకాలం ఉండాలన్నారు. ప్రతి ఏడాది ముత్యాలమ్మ తల్లి పండుగ నిర్వహిస్తూ సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగించాలన్నారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు నాగా సీతారాములును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు జయప్రకాష్,ఓబీసీ నాయకులు బొబ్బాల.వెంకట్ యాదవ్, ఉమ్మడి కారుకొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ యాసరపు నరసింహారావు, మాలోత్ బలరాం, మార్న.శ్రీనివాస్, ఏనుగుల. వెంగలరావు, బండ వెంకటేశ్వర్లు, కంకిపాటి సతీష్, బొల్లం రమేష్, విందారరావు వెంకటేశ్వర్లు, పోతురాజు వెంకన్న, కండె.రాములు, సోషల్ మీడియా సాయిచంద్, స్థానిక నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డు మురళికి ఘన సన్మానం




ఖమ్మం టౌన్, సూర్య న్యూస్: ఖమ్మం జిల్లా దళిత రత్న అవార్డు కు ఎంపికైన సందర్భంగా వేల్పుల మురళి కు మంగళవారం దళిత సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు.

# బాల్య వివాహరహిత అక్షయ తృతీయ ను జరుపుకుందాం

## -ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరిప్రసాదరావు

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

మనదేశంలో అక్షయ తృతీయ రోజు గొప్ప శుభదినముగా భావిస్తామనీ, ఆరోజున విలువైన ఆభరణాలను ఇంటికి తెచ్చుకోవడం శుభప్రదం అని విశ్వసిస్తామనీ అదే సందర్భంలో బాల్యవివాహాలు జరగకుండా మనమంతా ఐక్యంగా పోరాడాలని ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు పిలుపునిచ్చారు.ఏప్రిల్ 30 అక్షయ తృతీయ సందర్భంగా గత కొన్ని రోజులుగా ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట జిల్లాలో క్షేత్రస్థాయిలో హిందూ పూజారులు ముస్లిం ఖాజీలు క్రైస్తవ పాస్టర్లు ఫాదర్ లను భాగస్వాములను చేస్తూ విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు మాట్లాడుతూ బాల్య వివాహం చేయడం తీవ్రమైన చట్ట వ్యతిరేకమైన నేరమని ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరు చట్ట ప్రకారం శిక్ష అనుభవించాల్సి వస్తుందని తెలిపారు ఈ అక్షయ తృతీయ నాడు ఖమ్మం జిల్లా అంతట బాల్యవివాహాలు జరగకుండా పిల్లల హక్కులు భంగం కలగకుండా పరిరక్షించడంలో తమ సంస్థ నిబద్ధతతో పనిచేస్తుందని మత గురువులందరూ కూడా మద్దతుగా నిలుస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు ఎయిడ్ సంస్థ బాల్య వివాహ రహిత భారతదేశం కోసం పనిచేస్తున్న జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ భాగస్వామిగా ఉందని అది 416 జిల్లాల్లో 250 కి పైగా ఎన్జీవోల నెట్వర్క్ సమాహారం అని పేర్కొన్నారు ఖమ్మం జిల్లాలోని వివిధ మతాల పెద్దలు గురువులు బాల్య వివాహ రహిత భారత్ కోసం విస్తృత అవగాహన ప్రచార కార్యక్రమాలు పాలుపంచుకుంటున్నారని సామాజిక బాధ్యతగా తమ వంతు మద్దతుని తెలియజేస్తున్నారని ఖమ్మం జిల్లాలో ఏ దేవాలయం మసీదు చర్చి ఇతర ప్రదేశాలలో బాల్యవివాహాలు జరగమని విశ్వసిస్తున్నామని తెలిపారు ఈ విధంగా జిల్లాలో చిట్టచివరి వ్యక్తి వరకు కూడా బాల్య వివాహ రహిత భారత్ నినాదాన్ని తీసుకువెళ్లి సామాజిక సమీకరణ ద్వారా 2030 నాటికి బాలివివాహాలు లేని భారతదేశ అన్ని చూడడమే తమ లక్ష్యమని ఇది ఒక జాతీయ ఉద్యమంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు గత రెండు సంవత్సరాలలో దేశవ్యాప్తంగా తమ నెట్వర్క్ ద్వారా రెండు లక్షలకు పైగా బాల్యవివాహాలను ఆపేమని ఐదు కోట్లకు పైగా ప్రజల భాగస్వామ్యంలో బాల్య వివాహ వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారని గుర్తు చేశారు దేశవ్యాప్తంగా బాల్యవివాహాలను నిర్మూలించడానికి భారత సర్వోన్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ఇటీవల మార్గదర్శకాలు జారీ చేసిందని అందుకు అనుగుణంగానే జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ అలయన్స్ వ్యవస్థాపకులు భవన్ రిభవ్ రాసిన పుస్తకం వెన్ చిల్డ్రెన్ హావ్ చిల్డ్రన్ అత్యధిక ప్రాచుర్యం పొందిందని సంతోషం వ్యక్తం చేశారు మత పెద్దల నుంచి వచ్చిన అపారమైన మద్దతుతో చాలా ఉత్సాహంగా ఉన్నామని బాల్య వివాహం అనే దారుణమైన నేరాన్ని అంతం చేయడంలో సంస్థ పోరాటం లో ఇది కీలకమైన ముందడుగు అని చట్టాలు ఉన్నప్పటికీ అవగాహన లేకపోవడం వలన జరిగే నష్టంగా అభివర్ణించారు ఈ ఉద్యమంలో ప్రభుత్వ అధికారులు మత పెద్దలు సమాజ సేవకులు భాగస్వాములైనందుకు వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ సంవత్సరము బాల్య వివాహరహిత అక్షయ తృతీయ ను జరుపుకుంటారని విశ్వసిస్తున్నట్లుగా ఆయన తెలిపారు







# బి ఆర్ఎస్ సభ సక్సెస్ కు పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపిన నగర అధ్యక్షుడు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో 'నగర కమిటీ' ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల నిర్వహించిన బీఆర్ఎస్ బహిరంగ సభ ప్రజల విశేష మద్దతుతో ఘన విజయంగా ముగిసిందని పేర్కొన్నారు. లక్షలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా సభకు తరలివచ్చినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.సభకు అడ్డంకులు కలిగించేందుకు కాంగ్రెస్ నాయకులు చేసిన ప్రయత్నాలను తీవ్రంగా ఖండించిన నాగ రాజు... ఇందిరమ్మ ఇండ్ల ఎంక్వయిరీ పేరుతో ప్రజలను మీటింగ్ కు రాకుండా బెదిరించారని ఆరోపించారు. అయినప్పటికీ ప్రజలు "జై తెలంగాణ" నినాదాలతో ఉత్సాహంగా సభలో పాల్గొన్నారని చెప్పారు. కేసీఆర్ ప్రసంగానికి సభా ప్రాంగణంలో మరియు సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా కోట్లాది మంది ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయలేక విఫలమై, ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులపై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని విమర్శించారు. పువ్వాడ అజయ్ కుమార్ గారి పాలనలో ఖమ్మం నియోజకవర్గానికి భారీగా అభివృద్ధి జరిగిందన్నారు. ౧ గత ప్రభుత్వం పువ్వాడ అజయ్ కుమార్ గారి ఆధ్వర్యంలో సస్పెన్షన్ బ్రిడ్జి, మున్నేరు కాంక్రీట్ వాల్, రఘునాథపాలెం నుండి బూడిదంపాడు వరకు నాలుగు లైన్ ల రహదారి విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులు తప్ప ఖమ్మానికి మీరు స్వతహాగా తెచ్చిన నిధులుగాని చేసిన పనిగాని ఏమిలేదన్నారు






**మున్సిపల్ అభివృద్ధి పనులపై ఆగ్రహం:**

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో డివిజన్ లలో బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రాంట్ చేసిన అభివృద్ధి పనులను నిలిపివేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు కావస్తున్నా ఇంతవరకు డివిజన్ లలో ఒక్క పనికూడ జరగలేదన్నారు. కార్పొరేటర్లు డివిజన్ లలో అభివృద్ధి పనులకోసం రిప్రజెంటేషన్ ఇచ్చినా ఏ పని కూడా ప్రారంభించలేదని మండిపడ్డారు. మున్నేరు సీసీ వాల్ నిర్మాణంలో భూ నిర్వాసితులకు పరిహారం ఇవ్వకుండా దేనికి పనికిరాని ప్లాట్స్ ఇచ్చి చేతులు దులుపుకుందాము అని చూస్తున్నారన్నారు. ఇంతవకు వారికీ న్యాయం జరగలేదని అన్నారు.

**కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, మక్బుల్, తాజుద్దీన్ స్పందన:**

కాంగ్రెస్ నేత మురళి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన కేసీఆర్‌ను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ గారిని విమర్శించే స్థాయి మురళికి లేదని ధ్వజమెత్తారు. %దీ=ూ% పార్టీ మద్దతుతో గెలిచిన నువ్వు బీఆర్ఎస్ నాయకులను విమర్శించే స్థాయి ఎక్కడిదన్నారు. తుమ్మల నాగేశ్వరావు గారు సత్తుపల్లి ,ఖమ్మం ,పాలేరు నియోజక వర్గాల్లో ఓడిన చరిత్ర ఉంది వారినికూడ ప్రజలు బొంద పెట్టినట్టా అని ప్రశ్నించారు నువ్వు ఎంత చించుకున్న నీకు పదవులు రావు నీకన్నా కాంగ్రెస్ పార్టీలో సీనియర్లు చాలామంది వున్నారు వారికే ఇంతవరకు గతిలేదు. నీ స్థాయి ఏంటో తెలుసుకొని మాట్లాడితే మంచిదని ధైర్యం ఉంటే %దీ=ూ% పార్టీ సింబల్ మీద గెలిచిన నువ్వు రాజీనామా చేసి మళ్ళీ గెలవాలని సవాల్ విసిరారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసింది, పాలనలో తప్పుడు నిర్ణయాల వల్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని విమర్శించారు. పువ్వాడ అజయ్ చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తుపెట్టుకున్నారని, మళ్ళీ బీఆర్ఎస్‌కు అవకాశ మివ్వాలని భావిస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ బుర్రి వెంకట్, పసుమర్తి రామ్మోహన్, జ్యోతి రెడ్డి, భోజడ్ల రామ్మోహన్, ఎచ్చు ప్రసాద్, ఆరెంపుల వీరభద్రం, సత్తార్ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర





**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్:-**

మండల పరిధిలోని అయ్యవారిగూడెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల మహా జాతర ఉత్సవములు మంగళవారం ఘనంగా ప్రారంభించారు. సాయంత్రం నాలుగు గంటలకు అమ్మవార్ల గ్రామ ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించి ఉత్సవములు ప్రారంభించినట్లు ఆల య పూజారి నాగిరెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 30 వ తారీకు బుధవారం ఉదయం 10 గంటల నుండి సమ్మక్క సారలమ్మ అమ్మవార్లకు పుట్టింటి,అత్తింటివార్ల నుండి పసుపు కుంకుమలు తీసుకొని రావడం జరుగు తుందన్నారు.సాయంత్రం నాలుగు గంటలకు సారలమ్మ గోవింద రాజులను గ్రామస్తుల, భక్తుల ఆధ్వర్యంలో గద్దె పైకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ మహా జాతర ఉత్సవ ములకు మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి భక్తులు అత్యధిక సంఖ్యలో వచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవార్ల అనుగ్రహం పొందాలని పూజారి నాగిరెడ్డి తెలిపారు.

# రెండు కార్లు ఢీ : నలుగురు దక్షిణ కొరియా పర్యాటకులకు గాయాలు

**ఖమ్మం, సూర్య మేజర్ న్యూస్ ఏప్రిల్ :-**

ఖమ్మం జిల్లా జూలూరుపాడు మండలం వినోభా నగర్ గ్రామ సమీపంలో మంగళవారం రెండు కార్లు ఎదురెదురుగా వేగంగా వచ్చి ఢీకొన్న ఘటనలో ఎడుగురు గాయపడ్డారు. ఖమ్మం వైపు నుంచి భద్రాచలం కారులో వెళుతున్న దక్షిణ కొరియా టూరిస్టులున్న కారును ఎదురుగా వచ్చిన మరో కారు ఢీకొనడం తో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదం లో దక్షిణ కొరియా కు చెందిన నలుగురు పర్యాట కులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను కొత్తగూడెం ప్రభుత్వ అస్పత్రికి తరలిం చారు.స్థానిక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.







చివరి గింజ వరకు నాణ్యమైన

# ధాన్యాన్ని మద్దతు ధరపై కొనుగోలు చేయాలి....

**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**-భూ భారతి క్రింద వచ్చే ప్రతి భూ సమస్య పరిష్కారించాలి**

**-ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలి.,-మంత్రి నివాసంలో జిల్లా కలెక్టర్ తో కలిసి సంబంధిత అధికారులతో వివిధ అంశాలపై సమీక్షించిన మంత్రి పొంగులేటి**







**ఖమ్మం (సూర్య బ్యూరో):** యాసంగి పంట చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై కొనుగోలు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం లోని తన నివాసంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ధాన్యం కొనుగోలు, భూభారతి చట్టం అమలు, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రైతులు పండించిన చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై కొనుగోలు చేయాలని, సన్న రకం వడ్లకు క్వింటాల్ 500 రూపాయల బోనస్ అందించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, రైతులకు త్వరగా చెల్లింపులు చేసేలా వివరాలను ఎప్పటి కప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. యాసంగి పంటకు గాను జిల్లాలో 351 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 83 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, దీనికి గాను రైతులకు 85 కోట్ల 30 లక్షల రూపాయల చెల్లింపులు కూడా పూర్తి చేశామని, ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద మరో 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉందని అధికారులు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్స్ కు తరలించాలని మంత్రి అన్నారు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద ఎట్టి పరిస్థితుల్లోనూ కోతలు ఉండడానికి వీలులేదని, రైతులకు ఎక్కడ నష్టం రాకుండా చూసుకోవాలని, కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగుల కొరత రాకుండా చూసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. ఏప్రిల్ నెలాఖరు నాటికి భూభారతి రైతు సదస్సుల ద్వారా నేలకొండపల్లి మండలంలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి రెవెన్యూ అధికారులకు సూచించారు. మనం 20 రెవెన్యూ గ్రామాలకు ఇప్పటివరకు 2380 దరఖాస్తులు స్వీకరించామని, వీటిలో వెంటనే పరిష్కారం చూపేందుకు అవకాశం ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. రైతులకు భూ భద్రత కల్పించేందుకు ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం పూర్తి స్థాయిలో వినియోగించాలని, సాదా బైనామా దరఖాస్తులను వంద శాతం పరిష్కరించాలని, భూ భారతి చట్టం రూల్స్ ను తూచా తప్పకుండా పాటించాలని, నిర్దేశిత సమయంలో దరఖాస్తుల పరిశీలన జరగాలని, కార్యాలయం చుట్టూ రైతులు తిరగాల్సిన అవసరం ఉండకుండా చూడాలని అన్నారు. ప్రతి మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ చేయాలని అన్నారు. బేస్మెంట్ వరకు పూర్తి చేసుకున్న నిర్మాణాల వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేస్తే లక్ష రూపాయ లను ప్రభుత్వం విడుదల చేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ అందించిన లబ్ధిదారుల జాబితాను మరో సారి క్షేత్రస్థాయిలో పరిశీలించి అనర్హులు ఎవరైనా ఉంటే తీసి వేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లను ప్రజలు గ్రౌండ్ చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని, ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఇబ్బందులు ఉంటే వారికి మహిళా సంఘాల ద్వారా రుణాలు అందజేయాలని మంత్రి సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, డిఎం సివిల్ సప్లయిస్ శ్రీలత, డిఏఓ పుల్లయ్య, డిసిఓ గంగాధర్, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# ఇల్లు కావాలంటే డబ్బు ధనవంతుల ఎంపికలో కీలక పాత్ర కమిటీ సభ్యులదే..!

**-ఇందిరమ్మ ఇళ్ల కోసం పేద ప్రజల ఎదురుచూపులు**

**-ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులలో అధికంగా ధనవంతులే..?**

**- పంద్రేగుపల్లి గ్రామాలలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ధనవంతులను**





**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:-** మండల పరిధిలోని పంద్రేగుపల్లి పంచాయితీ నుండి ఇందిరమ్మ ఇండ్లు కొరకు ధరఖాస్తు చేసుకున్న అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయకుండా అనర్హులైన ఇందిరమ్మ కమిటీకి గ్రామస్థాయి వర్గం వారికి తమకు నచ్చిన రీతిలో ఎన్నుకోవడం జరగడంతో కటిక, పేదవారైనా పాము వెంకట్రావమ్మ, బలవంతు వెంకట్రావమ్మ, ఉమారాణి, మండల పరిధిలోని ఎంపీడీవో ఆఫీస్ ఎదుట ఏడుస్తూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల ప్రాజెక్టు పై బాధితులు విమర్శలు చేసే పరిస్థితి ఏర్పడింది. గ్రామ కమిటీల సారధ్యంలో కటిక నిరుపేదలు, వితంతువులు, వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి మండలి సభ్యులు పదే పదే చెప్పినప్పటికీ నియోజక వర్గం నుండి గ్రామస్థాయి వర్గం వరకు తమకు నచ్చిన రీతిలో ఎన్నుకోవడం జరగడంతో కటికి నిరుపేదలు ఆగ్రహం వ్యక్తం చేసే సందర్భాలు ఎదురవుతున్నాయి, మండలం మండల పరిధిలోని పంద్రేగుపల్లి గ్రామం, వనవరికిస్తాపురం, వెంకటాపురం, కొందరు నాయకులు తమ కార్యకర్తలకు ముందుగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వేయాలని పట్టుబడటం నేటికి కొన్ని పంచాయితీలో అక్షలు తేలని పరిస్థితి ఏర్పడింది. కమిటీలను నియమించటం వారు కేవలం ధనవంతులను ఎంపిక చేయటం కటిక నిరుపేదలపై చిన్న చూపు చూడటం ఇల్లు మంజూరు చేయటం అటువంటి సందర్భంలో కూడా కేవలం కాంగ్రెస్ కార్యకర్తలు, ధనవంతులను ఎంపిక చేయటం నియోజకవర్గం ఆయా మండలాలలో రచ్చ రోడ్డుకెక్కుతుంది ఇటువంటి సందర్భంలో కటిక నిరుపేదలు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయన తప్పడం లేదని దీనికి ప్రధాన కారణం మండలాల్లోని ఉన్న గ్రామాలలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల వల్ల రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా పార్టీ నవ్వుల పాలవుతుందన్నది. నగ్నసత్యమని వినికిడి! రాజకీయాలకు తావు లేకుండా నిష్పక్షపాతంతో, చిత్తశుద్ధితో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్న ఆశావాహులు.

## ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట - మేయర్ నీరజ



**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఇందిరమ్మ రాజ్యంలో ప్రజారోగ్యానికి రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట వేశారని ఖమ్మం నగరపాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు సూచన మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఖమ్మం నగరపాలక సంస్థ మేయర్ నీరజఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యర్రం బాలగంగాధర్ తిలక్ తో కలిసి ఇంటింటికి తిరిగి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమం 17 వ డివిజన్ శ్రీనివాస్ నగర్ మెయిన్ రోడ్డు సత్య సాయిబాబా గుడి ఆర్చి దగ్గర ప్రార ంభమైయింది. 31, 33,34 , 47, 48డివిజన్ ల్లో కార్యక్రమం జరి గింది. కార్యక్రమంలో పాల్గొన్న నగరపాలక సంస్థ మేయర్ నీరజ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమగ్ర అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. పనుల ఒత్తిడి కారణంగా తుమ్మల కార్యక్రమానికి రాలేకపోయారని మంత్రి సూచనల మేరకు తామీ కార్యక్రమం నిర్వహించామని నీరజ తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నేతలు,శ్రేణులు సకాలంలో కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేశారని యర్రం బాలగంగాధర్ తిలక్ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో.. AMC డైరెక్టర్ బోజ్జ, సత్యనారాయణ,ఓబీసీ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్ , కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, మాజీ కౌన్సిలర్లు సింగం అంజయ్య, బెడదమ్ సత్యనా రాయణ , నాలం సతీష్ దానాల వెంకటరమణ, , లక్కీ ఉపేందర్ సాధు శంకర్,, నల్లపు శ్రీనివాస్ , లింగం పల్లి సైదులు, బాలిని శ్రీనివాస్, తురక వీరభద్రమ్, గెల్లా కృష్ణవేణి,పిడుగు మల్లికార్జున్ పిడుగు ఉపేందర్ , బొమ్మగాని సైదులు, రేగు,, లింగస్వామి,జానీ సురేషు పుల్లయ్య sk జాకీర్ , Sk యూసఫ్, Sk జానీ Sk పాషా, భూమా నాగరాజు,నాగవరపు ప్రసాద్, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల తుది సర్వే చేయనున్న ప్రత్యేక అధికారులు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హుల జాబితాను తుది సర్వే నిర్వహించేందుకు ప్రత్యేక అధికారులు సన్నద్ధమవుతున్నారు. ఇందిరమ్మ ఇండ్లకు అర్హులను గుర్తించేందుకు మండలంలోని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులను ఎంపిక చేశారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ఎల్ 1లోని అర్హులను గుర్తించి గ్రామాల జాబితాను మండల ఎంపీడీఓ కు అందచేసారు.జాబితాను జిల్లా కలెక్టర్ కు పంపించారు.జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు సూచించిన అర్హుల జాబితాను ప్రత్యేక అధికారులను తుది సర్వే నిర్వహిస్తారని ఎంపీడీఓ కరుణాకర్ రెడ్డి తెలిపారు.తుది సర్వే లొ వ్యవసాయ శాఖ అధికారి దీపక్ ఆనంద్, ఇరిగేషన్ ఏఈ మీనా, ఇల్లందు ఇరిగేషన్ ఏఈ రవి కుమార్ లు మండలంలోని అనంతారం గ్రామపంచాయతీని మినహాయించి, 23 గ్రామపంచాయతీలో తిరిగి 480 ఇందిరమ్మ ఇండ్ల అర్హులకు తుది సర్వే నిర్వహిస్తారని ఎంపీడీఓ కరుణాకర్ రెడ్డి వెల్లడించారు.

## పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారుల బెదిరింపులు ఆపాలి

### పేదల సాగులో ఉన్న పోడు భూములన్నిటికీ పట్టాలు ఇవ్వాలి : నిమ్మల రాంబాబు



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని ఉలవనూరులో పోడు భూముల సమస్యపై జనరల్ బాడీ సమావేశం వేములపల్లి శ్రీనివాస్ (వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి) అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు. నిమ్మల రాంబాబు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి గిరిజన, గిరిజన పేదలు, వలస ఆదివాసి పేదలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు గత ప్రభుత్వం సర్వే నిర్వహించి పట్టాలు ఇవ్వకుండా ఆపడం వలన, పోడు సాగుదారులకు ఫారెస్ట్ అధికారులతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. పట్టాలు లేని భూములను గుంజుకుంటామని, ఆ భూములు ఎవరు సాగు చేయడానికి వీలులేదని ఫారెస్ట్ వారు బెదిరించడం వలన పోడు సాగు చేసుకుంటున్న పేదలు ఫారెస్ట్ వారికి ఎదురు నిలవలేక, ప్రభుత్వం నుండి హక్కు పత్రాలు అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి. పేదలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, గతంలో సర్వే చేసిన భూములకు ఫారెస్ట్ అధికారులు ఎటువంటి అభ్యంతరం తెలపవద్దని, బెదిరింపులకు గురిచేయొద్దని ప్రభుత్వం అధికారులకు హుకుం జారీ చేయాలన్నారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పాల్వంచ మండల అధ్యక్షులు కొంగర అప్పారావుపార్టీ ఉలవనూరు శాఖ కార్యదర్శి నిట్టా అమృత రావు, ప్రజా సంఘాల నాయకులు వజ్జా వాసు, నిట్టా ప్రసాద్, జార్జి ,సోనీ, బీమా, మనోజ్, దేవ, లక్ష్మయ్య, భద్యా నాయక్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన జి.ఎం వి.కృష్ణయ్య



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు ఏరియా సింగరేణి రన్స్,గోల్స్ స్టేడియం (24 ఏరియా) నందు వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోషియేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, వారి పిల్లలకు ఫుట్ బాల్, బాస్కెట్ బాల్ క్రీడలలో శిక్షణ ఇస్తున్నామని, తద్వారా పిల్లలకు శారీరకంగా, మానసికంగా ఎంతో దోహద పడతాయని, పిల్లలు చిన్నతనం నుంచే క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలన్నారు. వేసవి సెలవుల్లో క్రీడల పై దృష్టి పెట్టాలని, శిక్షకులు చెప్పిన మెళుకువలను పాటిస్తూ రాణించాలని సూచించారు. ఇందులో భాగంగా బాస్కెట్ బాల్, ఫుట్ బాల్ క్రీడలను 25 రోజులపాటు ఈ శిక్షణ శిబిరంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ శిక్షణను నిర్వహించడానికి అనుభవజ్ఞులైన శిక్షకున్ని నియమించడం జరిగిందని, ఈ అవకాశాన్ని ఉద్యోగుల పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జీవి.మోహనరావు, ఎస్టేట్ ఆఫీసర్ శివ వీరకుమార్, స్పోర్ట్స్ సెక్రటరీ సాయి స్వరూప్ , అధికారుల సంఘం నుంచి పవన్ కుమార్, గుర్తింపు సంఘం నుండి బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, ప్రాతినిధ్యం సంఘం నుండి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మెహబూబ్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ రమేష్ సింగ్, ఫుట్ బాల్ కోచ్ రాకేష్, బాస్కెట్ బాల్ కోచ్ సుమిత్ ఉద్యోగులు , తదితరులు పాల్గొన్నారు.

## పేదల స్వంతింటి కళను నెరవేర్చడంలో ప్రభుత్వాలు విఫలం



**అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)–** పేదవాడికి స్వంతింటి కలను నెరవేర్చడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని, ఏ ప్రభుత్వం వచ్చినా పేదవాడికి ఎప్పుడు మొండి చేయి చూపిస్తూనే ఉన్నాయని సిపిఐ నాయకులు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ళ అవకతవకలపై మంగళవారం స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు సయ్యద్ సలీమ్, జి రామకృష్ణలు మాట్లాడుతూ. ప్రభుత్వం పలు దఫాలుగా సర్వేలు నిర్వహించి ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అవకతవకలు జరుగుతున్నాయంటూ మండలంలోని పలు గ్రామాలలో ప్రజలు ఆరోపిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకు కాకుండా పెద్ద పెద్ద బిల్డింగులు ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్ళను కేటాయించడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులు అస్సలు ఇల్లు లేని వారికి మొదటి ప్రాధాన్యతగా, పూరి గుడిసెలలో నివసించే వారికి 2వ ప్రాధాన్యతగా, రేకుల షెడ్డులో నివసించే వారికి 3వ ప్రాధాన్యతలుగా పరిగణించి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలి కానీ ప్రస్తుతం ప్రకటించిన లిస్టులలో పేదవారి పేర్లు ఎక్కడ కనిపించిన దాఖలాలు లేవన్నారు. దీనిపై మండలంలోని పలు గ్రామాలలో ఘర్షణ వాతావరణం నెలకొంటుందని అన్నారు. .అర్హులైన పేదవారికి కాకుండా బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి వచ్చి పాగా వేసిన కొందరికి ఇందిరమ్మ ఇళ్ళు కట్టబెడుతున్నారనే ఆరోపణలు కూడా వస్తున్నాయని అన్నారు. ఇప్పుడు ప్రకటించిన లిస్టును కాకుండా అసలైన లబ్ధిదారులను ఎంపిక చేసి ఆ లిస్టులను మార్చి ప్రకటించాలని గ్రామస్తులు అధికారులను కోరుకుంటున్నారు. ఈ పరిణామాలను సిపిఐ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు మేల్కొని అర్హులైన,పేదవారైన లబ్ధిదారులకు ఇందరమ్మ ఇళ్ళను ఇవ్వకపోతే తీవ్ర స్థాయిలో ఆందోళనలు చేపడతామన్నారు. ప్రస్తుతం ప్రకటించిన అనర్హులైన వారి పేర్లను మార్చి ఇల్లు లేని నిరుపేదలకు ఆ ఇందిరమ్మ ఇళ్ళను కేటాయించవలసినదిగా సిపిఐ అశ్వారావుపేట మండల సమితి డిమాండ్ చేస్తుందని అన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ నృత్య దినోత్సవం







ఉర్రూతలూగించిన హైదరాబాద్, ఖమ్మం పాల్వంచ, కళాకారుల నృత్యాలు

### కళాకారులకు అభినందనలు తెలిపి సన్మానించిన అతిధులు

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** పాల్వంచ పట్టణ పరిధిలోని గణేష్ సాయి ఫంక్షన్ హాల్ లో జరిగిన అంతర్జాతీయ నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. స్థానిక జనహిత ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వరుసగా మూడవ సంవత్సరం జరిగిన అంతర్జాతీయ నృత్య ప్రదర్శనలు హైదరాబాద్ ఖమ్మం కొత్తగూడెం వరంగల్ పాల్వంచ తదితర ప్రాంతాల నుండి కళాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రదర్శించిన బృంద నృత్యాలు ప్రేక్షకులను బాగా అలరించాయి. కార్యక్రమంలో అతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగ సీతారాములు , డీసీఎంఎస్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ప్రముఖ విద్యాసంస్థల నిర్వాహకులు ఇటీవల డాక్టరేట్ పొందిన హరిబాబు పాల్వంచ కళాపరిషత్ సెక్రటరీ వేముల కొండలరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, కార్యక్రమ నిర్వాహకులు, ప్రముఖ కోలాట నృత్య కళాకారిణి బేరం శ్రీలక్ష్మి, పాల్వంచ పట్టణ ఎస్సై తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతారాములు మాట్లాడుతూ కళల్ని కళాకారులని ఆదరించాల్సినటువంటి అవసరం నేడు ఎంతైనా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జానపద శాస్త్రీయ ముత్యాలను మరిన్ని కళలను ఎన్నో రకాలుగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. కళాకారులందరికి అంతర్జాతీయ నృత్య దినోత్సవ అభినందనలు తెలిపారు.

## బాల బాలికలు తగు శిక్షణతో నృత్యాలలో రాణించాలి – కొత్వాల




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** నేటి బాలబాలికలు తగు శిక్షణతో నృత్యంలో రాణించాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. అంతర్జాతీయ నృత్య దినోత్సవం సందర్భంగా పాల్వంచలో జన హిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ డాక్టర్ బేర శ్రీలక్ష్మి నాయకత్వంలో కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా నాట్యాచార్యులు విగ్రహానికి, జ్యోతి ప్రజ్వలన చేసి కొత్వాల నృత్య పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ జనహిత ఫౌండేషన్ చైర్మన్ బేర శ్రీలక్ష్మి కోలాటం నృత్యాలు చేయటంలో, నేర్పడంలో నిష్ణాతురాలని, ఆమె ఆధ్వర్యంలో వందలాది కోళాట ప్రదర్శనలు నిర్వహిస్తున్నారన్నారు. శ్రీలక్ష్మి సామాజిక సేవ కూడా చేస్తారని కొత్వాల అన్నారు. కళలను కళాకారులను ప్రోత్సహించడం సామాజిక భాధ్యత అన్నారు. అనంతరం శ్రీలక్ష్మి దంపతులను కొత్వాల శాలువా తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు నాగ సీతారాములు, ఆరోరా చైర్మన్ తాళ్లూరి హరిబాబు, పాల్వంచ కళా పరిషత్ చైర్మన్ వేముల కొండలరావు, ఏఎస్ఐ కమల కస్తూరి, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, నరసింహా కుమార్, మాలోత్ కోటి నాయక్, సందు ప్రభాకర్, జి. వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిజెఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

### జెండాను ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షుడు బరగడి దేవదానం



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ ప్రజల సమస్యలను తీర్చుటలో ప్రభుత్వంతో సమన్వయంతో పని చేస్తూ పరిష్కారానికి పార్టీ కృషి చేస్తుందని తెలంగాణా జన సమితి రాష్ట్ర నాయకులు రామనాథం తెలిపారు. టీ.జే.యస్ పార్టీ 2018 లో ప్రొఫెసర్ కొదండ రాం సార్ ప్రారంభించారని గుర్తు చేశారు.పార్టీ ఆవిర్భవించి ఎనిమది సంవత్సరాలు పూర్తి అయిన శుభ సందర్బంగా మంగళవారం పాల్వంచ పట్టణంలో జిల్లా అధ్యక్షుడు బరగడి దేవదానం పార్టీ జెండా ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై రామనాథం మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలను పరిష్కరించవలసిన ప్రజా ప్రతినిధులు అందుకు భిన్నంగా వ్యవహరిష్తున్నందున నిజమైన ప్రతినిధులను ఎన్నుకొనుటకు ప్రజలను చైతన్య పరుచుటకు పార్టీని ప్రారంభించారని వివరించారు. అనంతరం స్వీట్స్ మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలో టీ.జే.యస్ పట్టణ అధ్యక్షుడు యస్డీ.టీ హుస్సేన్,మండల అధ్యక్షుడు బుడగం నాగేశ్వరరావు, కుడికాల ఆంజనేయులు, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# మోసపూరిత ప్రకటనలు చేసే సెలబ్రిటీస్‌తో జాగ్రత్తగా ఉండండి

### క్యాట్కో తెలంగాణ అధ్యక్షులు శంకర్ లాల్ చౌరస్య



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** వినియోగదారుల అభిమానాన్ని ఆసరా చేసుకుని కొంతమంది సెలబ్రిటీసు కాసులకు కక్కుర్తి పడి కూల్ డ్రింక్స్, ఆహార పదార్థాలు,వంట నూనెలు, బిస్కెట్లు, చాక్లెట్లు, మద్యం, సిగరెట్లు, గుట్కాలు, షాంపూలు, మందులు, సబ్బులు, వాషింగ్ పౌడర్లు, క్రీములు, పర్ఫ్యూమ్లు, టల్కమ్ పౌడర్స్, ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ వస్తువులు, మొబైల్ ఫోన్లు, వాహనాలు, బట్టలు డ్రస్సులు, వెండి, బంగారు నగలు విక్రయించే దుకాణాల ప్రకటనలు భారీ పారితోషకం తీసుకుంటూ అవస్తవ మోసపూరిత ప్రకటనలు మానుకోవాలని తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు శంకర్ లాల్ చౌరస్య అన్నారు హాస్పిటల్స్, విద్యా సంస్థల ప్రచారాలు, రియల్ ఎస్టేట్ వెంచర్స్, కార్పొరేట్ బిల్డర్స్ ప్రచారాలు, లాటరీలు మనీ సర్కులేషన్లు, మనీలాండరింగ్, హౌసింగ్ లోన్స్, గోల్డ్ లోన్స్, అంతేకాదు ఆన్లైన్ గేమింగ్, బెట్టింగ్ యాప్స్,లాంటి వ్యాపార ప్రకటనలను భారీ పారితోషకం తీసుకుంటూ వాస్తవాలకు దగ్గరగా ఉండే ప్రకటనలు కొన్ని అయితే, అవాస్తవ మోసపూరిత ప్రకటనలు వినియోగదారులకు హానికరమైనటువంటి అనారోగ్య కారకాలను వినియోగదారులకు ఆర్థికంగా మానసికంగా కొన్ని ప్రకటనలు నష్టం చేకూరుస్తున్న ప్రకటనలను ప్రమోట్ చేస్తున్నారని చౌరస్య ఆవేదన చెందారు. ఈ మధ్యకాలంలో 2019 వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం లోపభూయిష్టమైనటువంటి సరుకుల ప్రకటనలు చేసిన లోపభూయిష్టమైనటువంటి సేవల ప్రకటనలు చేసిన భారీ జుర్మానా తో పాటు జైలు శిక్ష కూడా విధించే అధికారము వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం ద్వారా కల్పించడం జరిగిందని, గతంలో శీతల పానీయాల ప్రకటనలు చేసిన సెలబ్రిటీస్ కూడా వాటి ప్రకటనలు చేయడం మానుకున్నారు, ఫెయిర్ అండ్ లవ్లీ క్రీమ్ ను కూడా ఫెయిర్ అండ్గ్లో గా మార్చుకోవడం జరిగింది. అభిమానించే అభిమానుల యోగక్షేమాలు చూడకుండా, తమ సంపాదనే ధ్యేయంగా పెట్టుకున్నటువంటి సెలబ్రిటీసు ప్రమోట్ చేసినటువంటి బెట్టింగ్ యాప్‌లలో అనేక మంది యువత బెట్టింగులు పెట్టి ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు అనేకంగా జరిగాయని అన్నారు. రియల్ స్టేట్ సంస్థలలో కూడా అభిమాన నటుల ద్వారా వచ్చే ప్రకటనలు చూసి లక్షలు వేచించి నష్టపోయిన వినియోగదారులు అనేకమంది ఉన్నారని, ఇటువంటి తరుణంలో వినియోగదారులు తమకు నష్టం చేకూర్చే ప్రకటనలుచేసే సెలబ్రిటీస్ "చిత్రాలను బహిష్కరించండి" అని కోరారు.

# ఇల్లందు పోలీసుల అంగన్వాడీల అరెస్టు అర్థం రాహిత్యం

### అబ్దుల్ నబి, తాళ్లూరి కృష్ణ



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) -** ఇల్లందు అంగన్వాడీల అరెస్టు అర్థం పర్థంలేనిదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబీ ,సిఐటియు మండల కన్వీనర్ తాళ్లూరు కృష్ణ,ప్రాజెక్టు కార్యదర్శి కల్లేపల్లి మరియా అన్నారు. మంగళవారం మండలంలోని కొమరారం, రొంపేడు, స్టేషన్ బస్తి ,ముకుందాపురం లోజరిగిన జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ మేడే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మే 20 న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి సీతక్క ఇంటిని ముట్టడిస్తారనే వార్తను పట్టుకుని ఇల్లందు పోలీసులు ముందస్తుగా ఇల్లందు అంగన్వాడి కార్యకర్తలను అరెస్ట్ చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ అరెస్టును ప్రజాస్వామ్యవాదులందరూ ఖండించాలని ఆయన కోరారు. అంగన్వాడీల నుంచి గాని సిఐటియుల నుంచి గాని రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ మంత్రి శీతక్క ఇంటిని ముట్టడిస్తామని పిలుపు ఇవ్వలేదని, ముందస్తు సమాచారం పేరిట అంగన్వాడీలను ఇల్లందు పోలీసులు అరెస్ట్ చేయడం అక్రమమన్నారు. వారిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలని కోరారు. అనంతరం కొమరారం సెక్టార్ లో ఇల్లందు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి అరుణ కి మే 20 న జరిగే సార్వత్రిక సమ్మె కు సంబంధించిన నోటీసు ను అందించామన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోడీ తెచ్చిన 4 లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మె బీఎమ్మెస్ మినహా అన్నిజాతీయ కార్మిక సంఘాలు,స్థానిక సంఘాలు సమ్మె లో భాగస్వామ్యం అవుతున్నాయని ఇది చారిత్రాత్మక సమ్మె అని అన్నారు. మంగళవారం తెల్లవారు ఝామున ఇల్లందు పోలీసులు మహిళలు అని చూడకుండా అక్రమంగా అరెస్టు చేయడాన్ని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు ఈసం వెంకటమ్మ తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమాలలో సీ హెచ్ రాంబాయి, ఎస్ కే ఫాతిమా,దీప్తి, పార్వతి పద్మ, ఆలేటి సంధ్య,వెంకటమ్మ, దయావతి, రమాదేవి, అరుణ, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# జూలూరుపాడులో అఖిల భారత ఐక్య రైతు సంఘం మహాసభ




**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకెఎస్) మండల మహాసభను నిర్వహించారు. అఖిల భారత ఐక్య రైతు సంఘం మండల సీనియర్ నాయకుడు పారుపల్లి బాబురావు జెండాను ఆవిష్కరించారు. మండల మహాసభకు లింగాల వీరభద్రం అధ్యక్షత వహించారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోతు కృష్ణ, ఏఐయుకేఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బానోతు ధర్మ పాల్గొని మాట్లాడుతూ భారత దేశంలో రైతాంగ పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, రైతాంగం ఈ పరిస్థితులపై ఉద్యమాన్ని ఉధృతం చేయాలన్నారు. రైతులు పండించిన పంటకు పార్లమెంటులో కనీస మద్దతు ధరను చట్ట బద్దత చట్టం చేయాలని,రైతాంగం పండించే అన్ని రకాల పంటలకు మార్కెట్ లో మద్య దలారిల చేతుల్లో దోపిడీకి గురిఅవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో వ్యవసాయ భూములకు సాగునీరు అందించటంలో ప్రభుత్వ పాలకులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. జూలూరుపాడు మండలంలోని వ్యవసాయ ఉప మార్కెట్ ను తక్షణమే శాశ్వత మార్కెట్ గా అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి కోరారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లు జూలూరుపాడు మండల వ్యవసాయ భూములకు సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతుల వ్యవసాయ భూములకు వెళ్లే రహదారులను తక్షణమే మరమ్మతులు చేపట్టి రోడ్లు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ మహాసభలో నూతన కమిటీని 11మంది సభ్యులతో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా లింగాల వీరభద్రం, ఉపాధ్యక్షులుగా గుగులోతు కృష్ణ,కార్యదర్శిగా తోటకూరి నరేష్,సహాయ కార్యదర్శిగా తెల్లం కృష్ణయ్య,కోశాధికారిగా పారుపల్లి బాబురావు, సభ్యులుగా నూనా వత్ బాబు,బానోతు బాలు,గంగావతు లక్ష్మణ్,పైదా వెంకటేశ్వర్లు, బానోతు వీరు, జేతీయ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సోడేం నరసింహారావు, తాటి నరసింహారావు, కంగాల వెంకటమ్మ, కే పద్మ, భానోతు ఈరు,సేవ, కల్తీ నాగేశ్వరావు, ప్రసాద్, శీను, రాములు, దశరథ్, సోమ్లా, కళ్యాణ్, జవహర్లాల్, భూక్య బాలు, ధనుమంతరావు,సేవ్య, నాగ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం

### కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని కొడవటంచ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి అదృశ్యమైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. గుండాల ఎస్సై సైదా రాహుఫ్ మంగళవారం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 19వ తారీఖు నుండి కొడవటంచ గ్రామానికి చెందిన కొటెమ్ బుచ్చి రాములు కుమారుడు కొటెమ్ రాజు కనబడుట లేదని ఈనెల 28న స్థానిక పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# నేడే చలో సింగరేణి హెడ్ ఆఫీస్ – జేఏసీ



**ఇల్లందు టౌన్, సూర్య మేజర్ న్యూస్)-** కాంట్రాక్టు కార్మికులకు వేతనాలను పెంచాలని విషయంపై మంగళవారం కొత్తపల్లి రఘు అధ్యక్షతన జేఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చలో సింగరేణి హెడ్ ఆఫీస్ కు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు తరలిరావాలని జేఏసీ నాయకులు తాళ్లూరు కృష్ణ షేక్ యాకుబ్ షావలి కార్మికుల కు విజ్ఞప్తి చేశారు. ఇల్లందు సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ సమావేశం, కొత్తపల్లి రఘు అధ్యక్షతన జరిగింది. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని సింగరేణిలో అనేక సమ్మెలు ధర్నాలు వినతి పత్రాలు అసెంబ్లీలో ప్రస్తావనలు జరిగిన ఈ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచే విషయంలో కాలయాపన చేస్తుందన్నారు. మేడే కానుకగా రాష్ట్ర ముఖ్యమంత్రి , ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచే ప్రకటన చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పుడున్న కార్మికుల వేతనాలు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి వేతనాలు లేకపోవడం వలన వారి కుటుంబాల పోషణ ఇబ్బందిగా మారిందన్నారు. తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు వేతనాలు పెంచుతానని హామీ ఇచ్చారని 17 నెలలు గడిచిన వేతనాలు పెంచకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చెందారు. తక్షణమే జీతాలపై నిర్ణయం తీసుకోవాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు వేముల గురునాథం పాల్గొన్నారు.

# కమిషనర్ శ్రీకాంత్ కు అంబేద్కర్ లైఫ్ అండ్ మిషన్ పుస్తకాలను బహుకరించిన జ్ఞాన సుందరం



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు మునిసిపల్ కమిషనర్ శ్రీకాంత్ కు ,మేనేజర్ అంకుశావలకి, మున్సిపల్ డిఈ కి ఈ నెలలో జరిగినఅంబేద్కర్ జయంతి నీ పురస్కరించి కొని మాల మహానాడు,బీఎస్పీ పార్టీ సీనియర్ నాయకులు జ్ఞాన సుందరం పోలిమాటి మంగళవారం మున్సిపల్ కార్యానికి వెళ్లి పుస్తకాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది పాలమూరు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 139వ మేడేను జయప్రదం చేయండి

### ఐఎఫ్టియు విస్తృత ప్రచారం.



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా 139వ మేడేను వాడవాడన నిర్వహించాలని ఐఎఫ్టియు అనుబంధ తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు తోడేటి నాగేశ్వరరావు, ఎండి. రాసుద్దీన్, పిలుపునిచ్చారు. ఇల్లెందు సి హెచ్ పి కొల్ ట్రాన్స్పోర్ట్ కార్మికుల వద్ద పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించి, కరపత్రాలను పంచి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ రంగ పరిశ్రమల అమ్మకాలను నిలిపివేయాలని,కనీస వేతనం నెలకు26వేల రూపాయలు ఇవ్వాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులందరిని పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. మే1నఇల్లందులో జరుగు ప్రదర్శనలో కార్మికులు సంపూర్ణంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోటార్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు డి. మోహన్ రావు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరాటి వెంకటేశ్వర్లు,ఐఎఫ్టియు జిల్లా సహాయకార్యదర్శి కొండపల్లి శ్రీనివాస్ నాయకులు మోరె వెంకటేశ్వర్లు,పి. రమేష్, యాకూబ్,బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాలలో సీటు సంపాదించిన ఎంపీపీ ఎస్ వేపలగడ్డ స్కూల్ విద్యార్థిని



గుండాల, సూర్య (మేజర్ న్యూస్) - వేపలగడ్డ గ్రామానికి సంబంధించిన గొగ్గల కాంతారావు, యశోద దంపతుల కుమార్తె గొగ్గల శ్రీవల్లి ఏకలవ్య పాఠశాల నిర్వహించిన అర్హత పరీక్షలో మంచి మార్కులు సాధించి ఆరో తరగతిలో సీటు సంపాదించింది. దీంతో తల్లిదండ్రులు, గ్రామస్తులు,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## గుండాల తహసీల్దారుగా రాజారావు బాధ్యతల స్వీకరణ



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- గుండాల తహసీల్దారుగా రాజారావు మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఇమ్మానియేల్ మణుగూరుకు బదిలీ అయ్యారు. కొత్తగూడెం ఆర్డిఓ కార్యాలయం నుంచి రాజారావు గుండాలకు తాసిల్దారుగా బదిలీ పై వచ్చి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలపై వచ్చే ప్రజలు నేరుగా తనను కలవాలని దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.

## గుండాల ఎంపీడీవో సరెండర్

గుండాల, సూర్య (మేజర్ న్యూస్) - విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఇందిరమ్మ గృహాల యాప్ నిర్వహణతో పాటు రాజీవ్ యువ వికాసంలో నిర్లక్ష్యంతో పాటు వీడియో కాన్ఫరెన్సుకు హాజరు కానందున గుండాల ఎంపీడీవో ఎస్ వి సత్యనారాయణ ను జిల్లా పరిషత్ కు సరెండర్ చేశారు. ఆయన స్థానంలో టేకులపల్లి సూపరింటెండెంట్ శ్రీనివాసరావుని అదనపు బాధ్యతలతో గుండాల ఎంపీడీవో గా నియమించారు.

## కొత్తగూడెం తెలంగాణ రెల్లి కుల సంక్షేమ సేవా సంఘం ఎన్నిక



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ రెల్లి కుల సంక్షేమ సేవా సంఘం కొత్తగూడెం కార్యవర్గం ఖమ్మం రిజిస్టర్ ఆఫ్ సొసైటీస్ లో రిజిస్టర్ చేశారు. ఈ మేరకు కార్యవర్గం వివరాలు ఇలా ఉన్నాయి. అధ్యక్షుడిగా బండి ధర్మారావు ఉపాధ్యక్షుడు గంగాధర రావు, ప్రధాన కార్యదర్శి బండి ప్రసాదరావు, సంయుక్త కార్యదర్శి దాలి హరిబాబు,కోశాధికారి అర్జీ రాందాస్,కార్యవర్గ సభ్యులు కళ్యాణి మోహన్ రావు, బండి సాంబాశివరావు, కోన వెంకటేష్, దుర్గాప్రసాద్ కళ్యాణి,ధర్మరాజు జమ్మ, సలహాదారులు బండి గణేష్, ఏడుకొండలు బంగారి లు నియమితులయ్యారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి పాల్గొన్నారు.

## భజన మందిర్ కి "ఏసీ "వితరణ చేసిన రామకృష్ణ దంపతులు



కొత్తగూడెం అర్బన్ సూర్య, (మేజర్ న్యూస్)- జిల్లా కేంద్రంలోని కొత్తగూడెంలోని భజన మందిర్ ఏరియాలో గల శ్రీ పాండురంగ భజన మందిర్ కు పట్టణానికి చెందిన చింతకుంట్ల రామకృష్ణ, ఆయన సతీమణి మమత లు ఏసీని వితరణ చేశారు. మంగళవారం ఆ దంపతులు ఇరువురు శ్రీ పాండురంగ దేవాలయానికి వెళ్లి ఏసీని ఆలైపోజర్లకు అందించారు. శ్రీ పాండురంగ భజన మందిరంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేయాలని పూజారులను అభ్యర్థించారు. చింతకుంట్ల రామకృష్ణ, ఆయన సతీమణి మమతా తోపాటు వారి కుమారులు రూపేష్, హృతికేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజలు రామకృష్ణ దంపతులను, కుమారులనవెంకటేశ్వర స్వామి, లక్ష్మీదేవి కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆశీర్వదించారు. ఏ సి ని అందుకున్న వెంటనే ఆలయంలో ఫిట్ చేయడం జరిగింది.

## మేడే ను ఘనంగా నిర్వహించాలి - టియుసిఐ పిలుపు



ఇల్లందు టౌన్, సూర్య మేజర్ న్యూస్)- లేబర్ కోడ్స్ రద్దు, పని గంటల పెంపుదలను నిరసిస్తూ 139 వ మేడేను జరపాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి ఇల్లందు ఏరియా అధ్యక్షులు పాయ వెంకన్న విజ్ఞప్తి చేశారు. మంగళవారం పాత బస్టాండ్ సెంటర్లోని ఐదవ ఫంక్షన్ ఆవరణలో హమాలీ కార్మికుల మాస్టర్ అడ్డా వద్ద మేడే ప్రచార సభ బోల సీతారాములు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో జిల్లా కార్యదర్శి యాకుబు షావలి ఇల్లందు ఏరియా అధ్యక్షులు వెంకన్న పాల్గొని మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజేషన్ కై సమాన పనికి సమాన వేతనం ఉద్యోగ సామాజిక భద్రతకై జీవించడానికి సరిపడే లీవింగ్ వేతనాలకై పిఎఫ్ ఈఎస్ఐ, సంక్షేమ బోర్డులకై పోరాడాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ అమ్మలు నిలుపుదల కోరుతూ పల్లెల్లో పట్టణాల్లో కర్మగారాలలో మేడేను నిర్వహించాలని తెలిపారు. అసంఘటిత కార్మిక వర్గానికి ఎలాంటి సోషల్ సెక్యూరిటీ లేదని సంక్షేమ రాజ్యంలో సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వం బాధ్యత అన్నారు. ఆ బాధ్యతను మరిచిపోయారనీ,ఒకపక్క కార్పొరేట్లకు రూ 15 లక్షల కోట్ల రాయితీలు కారు చౌకగా ప్రభుత్వ రంగ సంస్థల అప్పగింత విదేశీ పెట్టుబడులకు బార్ల గేట్లు తెరిచారన్నారు. మరొకప్రక్క పేదలకు ఇచ్చే సంక్షేమ పథకాలపై కోతలు, పేదలకు ఇచ్చే సంక్షేమా ఉచితాలు మంచివి కావని దీనితో ప్రజలు సోమరులుగా తయారవుతున్నారని వ్యాఖ్యానిస్తున్న సుప్రీంకోర్టు జడ్జిలకి, లక్షల కోట్ల రాయితీ పొందే కార్పొరేట్లు బ్యాంకులను లూటీ చేసే విజయ మాల్యలు కనపడటం లేదా అని ప్రశ్నించారు. చాలీచాలని జీవితాలతో బతుకు బండి లాగిస్తున్న శ్రమజీవులపై ఇంత కంటగింపూ పనికిరాదన్నారు. కార్మికులు పదుల సంవత్సరాలుగా కూడా పెట్టిన ప్రావిడెంట్ ఫండ్ కనీస పెన్షన్ ఒక వెయ్యి రూపాయలు కూడా ఇవ్వలేని ప్రభుత్వం సేవ పేరుతో ఎంపీ ఎమ్మెల్యేలకు అయిన వారు లక్షలాది రూపాయల పెన్షన్ పొందుతున్నారనీ,కార్మిక ఉద్యోగులు కూడపెట్టిన సొమ్ము పై కనీస పెన్షన్ రూ 9వేలు పెంచడం లేదన్నారు. మేడే సందర్భంగా ఈపీఎఫ్ పెన్షన్ అసంఘటిత కార్మిక పెన్షన్ రూ 9వేలు సాధనకై పోరాడాలి అన్నారు. హమాలీలకు తక్షణమే పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఇందిరమ్మ ఇళ్లలో ప్రాధాన్యత కల్పించాలని వారు కోరారు. ఈ సమావేశంలో, హమాలీ యూనియన్ అధ్యక్షులు గట్టు ఎలేందర్, మోటం సంపత్ భాజ్య శీను, చంద్రమౌళి, రాజశేఖర్ ,సందీప్, సాయి, నాగేష్, రామచంద్ర ,దుర్గారావు ,పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ కళలకు ప్రాధాన్యత ఇవ్వాలి

### టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- నేటి ఆధునిక యుగంలో సాంప్రదాయ కళలకు ప్రాధాన్యత ఇవ్వాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. అంతర్జాతీయ నృత్య దినోత్సవం సందర్భంగా పాల్వంచలో జనహిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న నాగా సీతారాములు పరమశివుని ప్రతిరూపమైన నటరాజు విగ్రహానికి, జ్యోతి ప్రజ్వలన చేసి నృత్య పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళలను కళాకారులను ప్రోత్సహించడం సామాజిక భాధ్యత అని కళల కోసం అనునిత్యం కృషి చేస్తున్న జనహిత ఫౌండేషన్ చైర్మన్ శ్రీలక్ష్మి ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నాగా సీతా రాములును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ రావు, ఆరోరా చైర్మన్ తాళ్లూరి హరిబాబు, పాల్వంచ కళా పరిషత్ చైర్మన్ వేముల కొండలరావు, ఏఎస్ ఐ కమల కస్తూరి, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

## జామియా మిలియాలో సివిల్స్‌కు ఉచిత శిక్షణ

### 2024 ఫలితాలలో 32 మంది ఎన్నిక

### మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ, మహిళలకు అవకాశం

### మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్ )- 2026లో జరగనున్న యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు హాజరు కానున్న అభ్యర్థులకు ఢిల్లీలోని జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీ వారు అందిస్తున్న ఉచిత శిక్షణను పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత శిక్షణ పొందేందుకు గాను విశ్వవిద్యాలయం వారు నిర్వహించే అర్హత పరీక్షలో మెరిట్ సాధించిన వారికి ఒక సంవత్సరం పాటు ఉచిత శిక్షణతో భోజన, వసతి మరియు ఏసీ సౌకర్యాలతో కల్పించటం జరుగుతుందన్నారు. యూపీఎస్సీ ఈ ఏడాది ప్రకటించిన ఫలితాల్లో జామియా మిలియాలో శిక్షణ పొందిన 32 మంది అభ్యర్థులు సత్తా చాటి పలు సర్వీసులలో నియమించబడ్డారని అన్నారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ వివరాలను వెబ్‌సైట్ లో రూ 1200 పరీక్ష రుసుము చెల్లించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని మైనారిటీ లు, ఎస్సీ, ఎస్టీ, మరియు మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 8520860785 అనే నంబర్‌కు సంప్రదించాలని అన్నారు.

## శిక్షణలో భాగంగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ హాల్‌ను సందర్శించిన ట్రైనింగ్ సబ్ ఇన్‌స్పెక్టర్లు




కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- శిక్షణలో భాగంగా ప్రస్తుతం కొత్తగూడెం కోర్టులో అటాచ్మెంట్‌లో ఉన్న ట్రైనింగ్ సబ్ ఇన్‌స్పెక్టర్లు మంగళవారం కొత్తగూడెం బార్ అసోసియేషన్ హాల్‌ను సందర్శించి, పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్ర లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ, పోలీసు వృత్తి ఒక పవిత్రమైన సేవావృత్తిగా పేర్కొన్నారు. ట్రైనీలందరూ "ఫ్రెండ్లీ పోలీస్" గా ప్రజలకు సేవ చేసి, తమ కర్తవ్య నిష్ఠతో ఉన్నతాధికారుల ప్రశంసలు పొందాలని సూచించారు. ఈ శిక్షణ వారి వృత్తిపరమైన ఎదుగుదలకు మూర్ఖకమైన పునాది అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జే. గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, సహాయ కార్యదర్శి కాసాని రమేష్, క్రీడల కార్యదర్శి ఉప్పు అరుణ్, కోశాధికారి కె. చిన్నికృష్ణ, గ్రంథాలయ కార్యదర్శి మాలోత్ ప్రసాద్, కోర్టు లైసన్ అధికారిగా ఎస్ఐ ప్రవీణ్,హెడ్ కానిస్టేబుల్ మహమ్మద్ అబ్దుల్ ఖనీ పాల్గొన్నారు.

# స్పెషల్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లును సన్మానించిన సీనియర్ న్యాయవాదులు



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)**– భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇటీవల స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా బాధ్యతలు స్వీకరించిన మెండు రాజమల్లును, మంగళవారం సీనియర్ న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా న్యాయవాద వృత్తిలో సేవలందిస్తున్న ప్రముఖులు, కొత్తగా బాధ్యతలు చేపట్టిన మేజిస్ట్రేట్‌కు తమ అభినందనలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ స్టాండింగ్ కౌన్సిల్స్ జి.వి.కే. మనోహర్ రావు, వెల్లంకి వెంకటేశ్వరరావు, ప్రభుత్వ ఇన్సూరెన్స్ కంపెనీల స్టాండింగ్ కౌన్సిల్ రావి విజయకుమార్, ఛీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఊటికూరు పురుషోత్తమరావు పాల్గొని మేజిస్ట్రేట్ రాజమల్లుకు శాలువాతో సన్మానం చేసి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు న్యాయవ్యవస్థలో మెండు రాజమల్లు సమర్థవంతమైన సేవలందిస్తారని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఇతర న్యాయవాదులు, న్యాయ సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల జీతం పెంపుపై ముఖ్యమంత్రి ప్రకటన చేయాలి

### నేడు హెడ్ ఆఫీస్ ముందు జరిగే దీక్ష, మహాధర్నాను జయప్రదం చేయండి : జేపీసీ నేతలు

**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) –** సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్, రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచాలని ఉదయం 9 గంటలకు దీక్ష, నాలుగు గంటలకు జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని జేపీసీ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం కొత్తగూడెం కార్పొరేట్ లోని వివిధ డిపార్ట్మెంట్లో కాంట్రాక్టు కార్మికుల మాస్టర్ అడ్డా వద్ద కార్మికులతో మీటింగ్ జరిగింది. ఈ మీటింగ్ లో జేపీసీ నాయకులు పెద్ద బోయిన సతీష్, భూక్య రమేష్ పాల్గొని మాట్లాడుతూ మేడే ఒకటినా కార్మికుల దినోత్సవం సందర్భంగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్మికుల జీతాలపై పెంపు ప్రకటన చేయాలని కోరారు. కాంట్రాక్టు కార్మికుల ఒకరోజు నిరసన దీక్ష, మహా ధర్నా ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వంపై సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి పెంచుతామన్నారు. సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను దోచుకుంటుందని,



కోల్ ఇండియా ఒప్పందాలు సైతం అమలు చేయకుండా కాంట్రాక్ట్ కార్మికులను వెట్టిచాకిరికీ గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు. గతసమ్మె సందర్భంగా సింగరేణి యాజమాన్యం లేబర్ కమిషనర్ సమక్షంలో చేసుకున్న అగ్రిమెంటు సైతం అమలు చేయడం లేదన్నారు. ఈ స్థితిలో సింగరేణి వ్యాప్తంగా మళ్లీ పోరాటం చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయించిందన్నారు. మేడే రోజున వేతనాలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. జరిగే నిరసన దీక్ష మహాధర్నాలో సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# మాట ఇస్తే మడేమి తిప్పని నాయకుడు మంత్రి తుమ్మల

### మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** అభివృద్ధి చేయడంలో బ్రాండ్ గా నిలిచిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట ఇస్తే మడేమి తిప్పని నాయకుడిగా పేరుగాంచారని మంత్రి తుమ్మల మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో నివసిస్తున్న కటుకూరు పూసుకుంట గ్రామాల గిరిజనుల కోసం, వారి కుటుంబాల శ్రేయస్సు కోసం కృషి చేసిన మహా నాయకుడు తుమ్మల నాగేశ్వరరావు అని మాజీ జెడ్పిటిసి జిల్లా సీనియర్ నాయకుడు పైడి వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన 40 సంవత్సరాలు కల నేటితో నెరవేరిందని ఇప్పటికే గిరిజనుల జీవితాలలో అనూహ్యమైన మార్పులు చూసామని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాజకీయ జీవితం మొదల నుండి ఆయన అడుగులో అడుగు వేసిన మాజీ జడ్పిటిసి పైడి తుమ్మలకు ముఖ్య అనుచరుడిగా ఆయన చేసే అభివృద్ధికి ప్రత్యేక పర్యవేక్షుడిగా కొనసాగుతున్నారు. ఈ క్రమంలోనే పూసుకుంటా కటుకూరు గిరిజనులకు వ్యవసాయంలో పామాయిల్ సాగులోను మేలుకోవాలను నేర్పి వ్యవసాయంపై అధికారులతో అవగాహన కల్పించి గిరిజనులు అన్ని విధాల అభివృద్ధి చెందాలని ఆశయంతో ముందుకు సాగుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయురారోగ్యాలతో ప్రజలకు అండదండగా ఉండాలని ఆశిద్దాం..

# కనీస వేతన సలహా మండలి తీర్మానాలను వెంటనే గెజిట్ చేసి అమలుపరచాలి

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్రంలోని షెడ్యూల్ పరిశ్రమల కనీస వేతనాల ప్రతిపాదనలను తక్షణమే గెజిట్ చేసి అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ ముగ్దూమ్ భవన్ లో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుకి వినతిపత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా కనీస వేతనాల సలహా మండలి సభ్యులు ఎండి యూసుఫ్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎండి అక్బర్ ఆలీ లు మాట్లాడుతూ గత 10 సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలోని కార్మికులకు కనీస వేతనాలు పెరగక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారని, యాజమాన్యాలు అరకొర వేతనాలు చెల్లించి శ్రమదోపిడికి పాల్పడ్డాయి అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు పెంచడానికి కనీస వేతనాల సలహా మండలిని ఏర్పాటు చేసి అనేక దఫాలుగా సమావేశాలు నిర్వహించారని, సోమవారం రోజున జరిగిన కనీస వేతనాల



సలహా మండలి లో తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించడం జరిగిందని, కార్మికుల పర్వదినమైన మే 1 వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల సలహా మండలి పంపించిన ప్రతిపాదనలను అంగీకరించి అధికారికంగా ప్రకటించాలని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గెజిట్ చేసి అమలు పరుచుటకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ప్రస్తుతం సింగరేణిలో కేంద్ర ప్రభుత్వ కనీస వేతనాలు జీవో ప్రకారం వేతనాలను కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులు పొందుతున్నారని, వారికి రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలను ఆమోదించిన వెంటనే సింగరేణి అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులకు అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మరియు ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, చట్టబద్ధమైన లీవులు కల్పించాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శులు అఫ్రోజ్ ఖాన్, యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ క్రిస్టోఫర్, కార్యవర్గ సభ్యులు దొడ్డిపట్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు గనుల వేలం ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం ప్రయివేటీకరణ ఆపాలి

### మే 20 దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి

### మంద నరసింహారావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.కా.ఎం.యూనియన్ - సిఐటియు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** మార్చి 18న న్యూఢిల్లీలో కేంద్ర కార్మిక సంఘాలు ఫెడరేషన్లు సమావేశమై కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న కొత్త లేబర్ కోడ్స్ ఉపసంహరించుకోవాలని బొగ్గుగనుల వేలం ఆపి కోల్ ఇండియా సింగరేణి సంస్థలకు కేటాయించాలని, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం, ప్రైవేటీకరణ విధానాలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మే 20 తారీకున ఒకరోజు దేశ వ్యాప్తి సమ్మె పిలుపుకు పిలుపునిచ్చాయని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు పేర్కొన్నారు. ఈ సమ్మెలో సింగరేణి కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం సిఐటియు కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నరసింహారావు మాట్లాడుతూ కార్మిక హక్కులు తీసివేసి కార్మికులను ఉద్యోగులను యాజమాన్యాలకు కట్టు బానిసలుగా చేయడానికి మోడీ ప్రభుత్వం 29 పాత చట్టాలను రద్దు చేసి నాలుగు కోట్లుగా తీసుకువచ్చిందని కార్మిక వర్గం ప్రతిఘటన చేయకపోతే కట్టు బానిసలుగా మారే ప్రమాదం ఉందని తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో బ్లాకు లన్ని సింగరేణికే కేటాయించాలని కొత్తదను లేకపోతే కోల్ ఇండియా, సింగరేణి కంపెనీలు ఉనికి కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు జి రాజారావు ,విజయగిరి శ్రీనివాస్ , వై వెంకటేశ్వరరావు, గడ్డల నరసింహారావు, పీవీ లక్ష్మీనారాయణ, కూరపాటి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ రాజకీయ శిక్షణా తరగతులు





మహిళా కాంగ్రెస్ వర్క్ షాప్ నిర్వహణ

### సద్వినియోగం చేసుకోవాలన్న మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవి ప్రసన్న

**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్)** కొత్తగూడెంలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సునీతారావు ఆదేశానుసారం, రెవిన్యూ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచనల మేరకు వర్క్ షాప్ నిర్వహించడం జరిగిందని దేవి ప్రసన్న తెలిపారు. రాజకీయ శిక్షణా తరగతుల్లో ఒక్క రోజు మహిళ కాంగ్రెస్ వర్క్ షాప్ లో ముందుగా మహిళా కాంగ్రెస్ క్యాడర్ తో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రస్తుత రాజకీయ పరిస్థితులు మహిళలు ఎదుర్కొంటున్న టువంటి సమస్యలపై చర్చించారు. నాటి స్వాతంత్రోద్యమంలో మహిళ పాత్ర, స్వాతంత్రోద్యమంలో కాంగ్రెస్ మహిళా కార్యకర్తలు చూపిన తెగువ పై కంచర్ల చంద్రశేఖర్, ఆర్ల మురళి, యలమందల మంజులత, అరకెలా కరుణాకర్ మాట్లాడారు. వారు మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర పోరాటంలో మహిళలు అత్యంత దేశభక్తి చాటుకున్నారని తెలిపారు. నాటి మహిళల త్యాగాల గాధలు చరిత్రపుటల్లో చిర స్థాయిగా నిలిచిపోయాయన్నారు. స్వతంత్ర ఉద్యమంలో కాంగ్రెస్ దేశ ప్రజలను, దేశాన్ని వలసవాదుల నుంచి రక్షించుకుందని, స్వాతంత్రోద్యమంలో మహిళ పాత్రను వివరించారు. దేశం కోసం దేశ నిర్మాణం కోసం పోరాటం చేసిన నాటి మహిళల పోరాట పటిమ నేటి ఆధునిక మహిళకు స్ఫూర్తిదాయకం కావాలని, మహిళా సాధికారత మహిళా కాంగ్రెస్ మహిళా కార్యకర్తలు మహిళా నాయకులు శక్తిగా మహిళా శక్తిగా తయారు కావాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్, జిల్లా కార్యదర్శులు, బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు బండ్ల రజిని, పొదిలి జ్యోతి, పందాల సరిత, బోడా దివ్య, బర్ల నాగమణి, సున్నం లక్ష్మి, బూరుగుపల్లి పద్మశ్రీ, గుగులోతు కమలా బాయ్, గాలిపల్లి స్వరూప, కూరపాటి సౌజన్య, కటకం వరలక్ష్మి, కూరపాటి సౌజన్య, గుగులోతు ప్రియాంక, గుండాల అరుణ, తమ్మ రాగవి, ఆకునూరి సుప్రియ, బుక్య శ్రీదేవి, మచ్చల పార్వతి, భూక్యా సుగుణ, బడుగు కృష్ణవేణి, దొడ్డి హైమావతి, శెట్టి జయమ్మ తదితరులు పాల్గొన్నారు.